


బాలమిత్ర
మే - 2009
Rs.
12

Founder B.V. RADHAKRISHNA

బాలమిత్ర

బాలల సచిత్ర మాసపత్రిక

సహాయ సంపాదకుడు: బి.ఆర్. వరదరాజులు

సంపుటి: 62 మే-2009 సంచిక: 5

ఇదీ మన కంప్యూటరు

క్లిష్టమైన గణితశాస్త్ర సమస్యలను త్రుటిలో సాధించే ఎలక్ట్రానిక్ యంత్రమే కంప్యూటరు. ఇది కూడిక, తీసివేత, హెచ్చవేతం, భాగాహారాలను సులభంగా చేస్తుంది. నిజానికి కంప్యూటరును 'ఎలక్ట్రానిక్ మెదడు' అనవచ్చు.

దీనికి ఒక జ్ఞాపకశక్తి కేంద్రం వుంటుంది. అందులో వివరాలన్నిటిని పదిలపరచుకుంటుంది. కావలసినప్పుడు ఆ జ్ఞాపకశక్తి కేంద్రం నుండి అవసరమైన వివరాలను తిరిగి పొందవచ్చు. మొట్టమొదటి కంప్యూటరును 1944లో అమెరికాలోని హార్వార్డ్ విశ్వవిద్యాలయం వారు రూపొందించారు. కంప్యూటరును సృష్టించింది మనిషి మెదడు. ఇది గణితశాస్త్ర సమస్యలను అతివేగంగా సాధించగలదు. కంప్యూటరులో వేలకొలది ఎలక్ట్రానిక్ భాగాలున్నాయి. ఆధునిక విజ్ఞానశాస్త్రంలో కంప్యూటరును విప్లవాత్మకమైన మార్పును తెచ్చిందంటే అతిశయోక్తి లేదు.

- ఎడిటర్

విడిప్రతి: రూ.12 64 పేజీలు

జంతువుల్లో ఇంజనీర్

జంతువులకు మాట్లాడటం రాదన్న మాటేగాని మనుషులు చేసే పనులన్నీ జంతువులు చేయగలవు. ఇళ్ళు నిర్మించడంలో మనిషి తెలివిమీరాడని అనుకుంటాం గాని పక్షుల గూళ్ళు చూడండి! ఎంత నైపుణ్యంతో నిర్మించినట్లు కనిపిస్తాయి. కొన్ని పక్షులయితే మనుషులకంటే బాగా తమ గూళ్ళను అలంకరించుకుంటాయట! జంతువులలో బీవర్ అనే జంతువొకటి వుంది. మనుషుల్లో ఇంజనీర్లు ఎలాగో ఈ బీవరు అలాంటిది అన్నమాట! తమ నివాసాన్ని నిర్మించుకోవడమే దానికి దారిని. అవసరమయితే వంతెనలను కట్టగలదు ఈ జంతు ఇంజనీరు. నిజానికి వంతెనలు నిర్మించే సందర్భంలో ఆ చుట్టుపక్కల బీవరు నివాసాలను గురించి వెదుకుతారు. ఎందుకంటే అక్కడి నీటివనరు దాటడానికి అతితక్కువ వెడల్పు ప్రాంతంలో అది చెట్టు కొమ్మలు, ఆకులు వగైరాతో అప్పటికే వంతెనలు నిర్మించుకుంటుంది. ఆ ప్రదేశమే వంతెన నిర్మాణానికి అనువుగా నిర్ణయించ బడుతుంది.. బీవరుకున్న అత్యంత శక్తి దాని పళ్ళలోనే వుంది. కేవలం పళ్ళతో పెద్ద పెద్ద కొమ్మలు తేలికగా విరిచేస్తుంది. వీటి పండ్లమీద నారింజ పూత వుంటుంది. దానివల్ల గట్టి చెట్లను కొరికినా వాటి పళ్ళు చిట్లకుండా విరగకుండా అడ్డుకుంటుంది.


పైన రెండు పళ్ళు కింద రెండు పళ్ళు ఎక్కువగా వాడుతుంటాయి. ఈ పళ్ళు జీవితాంతం పెరుగుతునే వుంటాయి. తరచూ తింటుండడం చెట్లను నిరవడం వల్ల అరుగుదల వున్నా ఎల్లప్పుడూ పెరుగుతుండటం వీటికి దేముడిచ్చిన వరం. కళ్ళమీద కూడా ఒక పొర ఉండడం వల్ల నీటిలో వున్నప్పుడు కూడా వీటి కళ్ళు తెరచి వుండటానికి ఉపయోగపడుతుంది. నీటిలో వున్నప్పుడు దీని చెవులు ముక్కు గట్టిగా మూసుకుపోతాయి. నేలమీద నడిచేటపుడు ఇవి నెమ్మదిగా నడుస్తాయి. ఎలుక పంది జాతికి చెందిన ఈ బీవరు రోడెంటు, చూడడానికి ఎలుకలా వున్నా నీటిలోనే నివసిస్తుంది. పెద్ద కొమ్మలు విరిచి, నిలువుగా పాతుతాయి. కొన్ని వరసలు అలా పాతాక వాటి మీద అడ్డంగా కొమ్మలు, ఆకులు వేస్తాయి. అనువైన ప్రదేశం చూసుకుని అక్కడ చెట్ల కొమ్మలు ఆకులతోనే గూడు నిర్మించుకుంటుంది. ఇదివరకు నిలువుగా నాటిన కొమ్మలు వాటి మీద ఆకులు వంటి నిర్మాణం దీని గూడు చేరడానికి వంతెనలా ఉపయోగపడుతుంది. ఈ వంతెనను ఇతర నీటి ప్రాణులు ఉపయోగించలేని విధంగా నిర్మిస్తాయి. - శ్రీమతి టి. లక్ష్మి హైదరాబాదు

ప్రముఖ పట్టణాలు - నదులు

మన దేశంలో పెద్ద పెద్ద నగరాల నుంచి చిన్న పట్టణాల వరకు నది ఒడ్డునే ఏర్పడి నాగరికతకు చిహ్నంగా నిలిచాయి. వాటిలో ప్రముఖ పట్టణాలు, నగరాలు, వాటి ఒడ్డున ఏర్పడిన నదులు :-

1. అలహాబాద్ - గంగ, యమున, సరస్వతి (కనుమరుగైనా ఒకప్పుడున్న స్థలం)
2. అయోధ్య (రామజన్మ భూమి) - సరయూనది
3. ఆగ్రా (తాజ్‌మహల్‌కు ప్రసిద్ధి) - యమున
4. కలకత్తా - హుగ్లీనది
5. హరిద్వార్ - గంగ
6. లక్నో (ఎంబ్రాయిడరీ వస్త్రాలకు ప్రసిద్ధి) - గోమతి
7. నాసిక్ - గోదావరి
8. శ్రీనగర్ (కాశ్మీరు శాలువలకు, కుంకుమ పూవుకు ప్రసిద్ధి) - జీలం
9. తిరుచిరాపల్లి తిరుచ్చి- కావేరి
10. తిరునల్వేలి (తిరునల్వేలి హల్వా ప్రసిద్ధి) - తామరభరణి
11. విజయవాడ - క్రిష్ణానది
12. ఢిల్లీ - యమున (మనదేశ రాజధాని
13. బదరినాథ్ - గంగ (మంచు లింగం ప్రసిద్ధి)
14. హైదరాబాద్ - మూసీనది
    (చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, ముత్యాలకు ప్రసిద్ధి)
15. కాన్పూర్ - గంగానది
16. మధురై (మధురై మీనాక్షి దేవాలయానికి ప్రసిద్ధి) - వైగైనది
17. పాట్నా - గంగానది
18 సూరత్ (వస్త్రాలకు ప్రసిద్ధి ముఖ్యంగా చీరలు) - తపతినది
19. కుంభకోణం (అనేక హిందూ దేవాలయాలు గల పట్టణం) - కావేరినది
20. వారణాసి - గంగానది (కాశీ విశ్వనాధుడిగా ఈశ్వరుడిక్కడ ప్రసిద్ధి)
21. జబల్‌పూర్ - నర్మదానది.

చూశారా! నదీతీరాన గల నగరాలు, పట్టణాలు ఏదేని ఒక విషయంలో లేదా పలు విషయాలకు ఎలా ప్రసిద్ధి పొందాయని!!! ఇందులో అయిదు మహానగరాల గుండా మన పవిత్ర గంగానది ప్రవహిస్తూ ప్రత్యేకంగా నిలిచింది. - శశిరేఖాలక్ష్మణ్, చెన్నై



ఇద్దరు మోసగాళ్ళు

కోటిపల్లిలో కోటిలింగం, జోగినాథం-అనే ఇద్దరు మోసగాళ్ళు వుండేవాళ్ళు. వాళ్ళిద్దరూ తమ తెలివితేటల్తో కోటిపల్లి ప్రజలను మోసగించి, తమ పబ్బం గడుపుకుంటుండేవారు.

ఓరోజు కోటిలింగం, "ఈవేళ కొబ్బరికాయుల కామయ్యను, ఓ చూపు చూద్దాం పద!" అన్నాడు. కొబ్బరికాయుల కామయ్యను ఏవిధంగా మోసగించాలో వాళ్ళిద్దరూ అప్పుడే ఓ పథకం వేసుకున్నారు.

కోటిలింగం ముందుగా కామయ్య ఇంటికెళ్ళాడు.

"ఏమండీ కామయ్యగారూ! మీ వద్ద కొబ్బరికాయులు క్రయుం చేయుడానికి వచ్చాను. తమ దగ్గిర కొబ్బరికాయు లెన్ని వున్నాయో, నాటి ధర ఏమిటో చెప్పండి!" అన్నాడు.

కామయ్య ఒకసారి పొడిదగ్గు దగ్గి, "నా వద్ద ప్రస్తుతం రెండువందల కాయులున్నాయి. వంద కాయుల ఖరీదు వంద రూపాయులు. పైన తగ్గితే బేరం కుదరదు. నీ కిష్టమయితే చూచుకో!" అన్నాడు.

సరే! సొమ్ము తీసుకొని కాయులివ్వండి!" అంటూ తోటిలింగం మొత్తం సొమ్ము కామయ్య కిచ్చాడు.

కామయ్య సొమ్ము లెక్కబెట్టుకుని బొడ్లో దోపుకున్నాడు. "ఇటురా అబ్బీ!" అంటూ కొట్టు గది తలుపు తెరిచి కొబ్బరికాయుల మూట కోటిలింగం నెత్తికెత్తాడు.

'ఇకనేం! పథకం బ్రహ్మాండంగా విజయువంత మౌతుంది' అనుకుంటూ కోటిలింగం కొబ్బరికాయుల మూట తీసుకుని వీధి మలుపుతిరిగాడు.

సరిగ్గా ఆ సమయుంలో జోగినాథం కామయ్య దగ్గరికి వచ్చాడు. "అయ్యా కామయ్యగారూ! నా కిప్పుడు అత్యవసరంగా రెండు వందల కొబ్బరికాయులు కావాలి, వంద నూటయాభై రూపాయ లయినా-నాకు అభ్యంతరంలేదు!" అన్నాడు

కొబ్బరికాయులు ఇప్పుడే అమ్మేశాను అన్న సంగతి గుర్తుకొచ్చి కామయ్య మనసులో 'అరెరే!' అనుకున్నాడు, వెనువెంటనే అతడికో గొప్ప ఆలోచన స్ఫురించింది.

అలాంటి ఆలోచనలు కామయ్య బుర్రలో యెన్నో పుడ్తుంటాయుని ఇద్దరు మోసగాళ్ళకి ముందే తెలుసు.

కామయ్య జోగినాథంతో, "పదినిముషాల్లో వస్తాను, కూర్చో అబ్బాయ్!" అని చెప్పి పెరటి గుమ్మంవైపు వేగంగా లోపలి కెళ్ళాడు.

అప్పటికే కోటిలింగం పెద్దవీధి దాటి పెరటి వీధి మలుపు తిరుగుతుండగా, కామయ్యని పిలిచాడు.


"అబ్బీ! ఇంట్లో కొబ్బరికాయుల అవసరం వుందట, ఆ సంగతి మర్చిపోయి, నీకు బేరం యిచ్చాను, ఆ కొబ్బరికాయులు ఇచ్చి, నీ సొమ్ము వాపసు తీసుకుపో!" అన్నాడు కామయ్య.

"ఏమండోయ్, కామయ్యగారూ! నేనూ కొబ్బరి కాయుల వ్యాపారినే, బేరం యిచ్చిన తరువాత తిరిగి కాయులు యివ్వడం జరగదు, అంతగా కావాలంటే, వందకి నూట పాతిక, ఇచ్చి తీసుకోండి!" కోటిలింగం ఖచ్చితంగా చెప్పాడు. 'ఓరి భడవా!' అనుకుంటూ కామయ్య ఆలోచనలో పడ్డాడు. ఓ యాభై పోయినా, మరో యాభై వస్తా యనుకుంటూ, "సరేలే! కాయులివ్వు!" అంటూ కామయ్య రెండువందల యాభై తెచ్చి కోటిలింగాని కిచ్చాడు. కోటిలింగం సొమ్ము తీసుకుని సంతోషంతో వెళ్ళిపోయాడు.

కొబ్బరికాయులు తీసుకుని పెద్ద గుమ్మంలోకి తిరిగొచ్చిన కామయ్యకు అక్కడ జోగినాథంగాని, సింగినాథంగాని ఎవరూ కనిపించలేదు. ఇద్దరు మోసగాళ్ళ మోసం గ్రహించిన కామయ్య గుండెలు బాదుకుంటూ కుప్పకూలిపోయాడు.

కె. వరలక్ష్మి విశాఖపట్నం





తోడుదొంగలు

తిరుపతయ్య, చంద్రయ్య పట్నంలో పని ముగించుకొని తమ గ్రామానికి వస్తున్నారు. దారిలో అడవిమార్గం వున్నందువలన అటువైపు బండివాళ్ళు రారు. ఇద్దరూ కాలినడకన బయలుదేరారు.

దాంతో వారికి ఓ పాడుపడిన బావి కనబడింది. దాన్ని చూడడంతో తిరుపతయ్య ఏదో చెప్పాలని అనుకునేంతలో ఒక వ్యక్తి పరుగున వచ్చి బావిలో పడ్డాడు. బావిలోపడిన వ్యక్తి "నన్ను రక్షించండి... రక్షించండి" అని అరవసాగాడు. చంద్రయ్య ఎంతో జాలిగలవాడు. తన కళ్ళముందర ఆ వ్యక్తిపడే బాధలు తట్టుకోలేక వేగంగా బావి వద్దకు వెళ్ళాడు.

తిరుపతయ్య అతని వద్దకు వచ్చి, "ఏం ఆ వ్యక్తిని కాపాడాలనుకుంటున్నావా. ఇక్కడ జరిగే సంగతి నీకే తెలియదు. నాతోరా. మన గ్రామానికి వెళదాం" అన్నాడు.

చంద్రయ్య అతని మాటలు వినకుండా, "మన కళ్ళ ముందర బావిలో పడిన వ్యక్తిని మనం రక్షించకపోతే, ఈ అడవిలో ఎవరు రక్షిస్తారు. నీకు మానవత్వం లేదు. ఇందులో మనం ఆలోచించవలసింది ఏమీ లేదు. అన్నిటికీ అనుమానాలా' అంటూ తన పంచె, చొక్కా విప్పాడు. అంతలో తిరుపతయ్య, "అయితే నేను వెళతాను నువ్వు పనులన్నీ ముగించుకొని రా" అంటూ ముందుకి కదిలాడు.

చంద్రయ్య బావిలో దుమికి, అతి కష్టంతో, బావిలో వున్న వ్యక్తిని పైకి తీసుకువచ్చాడు. అక్కడ తన పంచె మాత్రం వుంది. చొక్కా కనిపించలేదు. తన చొక్కా జేబులో ఐదువేల రూపాయలు వుండడం గుర్తుకు రావడంతో అతని కంగారు ఎక్కువై నలువైపులా చూసాడు.

ఎ. పద్మజ, హైదరాబాదు

ఒక వ్యక్తిని పట్టుకువచ్చాడు. ఆ వ్యక్తి చేతిలో తన చొక్కా వుంది. చంద్రయ్య గబుక్కున తన చొక్కా లాక్కుని, జేబులో ఐదువేలు వుండడం గమనించి తృప్తిచెందాడు.

తిరుపతయ్య ఆ ఇద్దరు వ్యక్తులను చెట్టుకు కట్టడంతో చంద్రయ్య అనుమానంతో, "ఏం జరిగింది. వారిద్దరూ ఎవరు?" అనడిగాడు.

వారి సంగతి తరువాత చెబుతాను క్రిందటనీలాగేనేను ఇటువైపు వస్తున్నపుడు, నా కళ్ళముందర ఒక వ్యక్తి బావిలో పడి అరవసాగాడు. నేనూ నీలాగ జాలితో నా చొక్కా విప్పి బావిలో దుమికి ఆ వ్యక్తిని రక్షించాను. తరువాత చూస్తే విప్పిపెట్టిన నా చొక్కా కనిపించలేదు. అందులో రెండువేల రూపాయలుంది. నేను కాపాడిన వ్యక్తి బాధతో, "అయ్యో! నన్ను రక్షించడానికి వచ్చి, మీ డబ్బు పోగొట్టుకున్నారు" అన్నాడు. అందుకు నేను, "పర్వాలేదు

మనం వచ్చినపుడు ఈ బావి కనబడ... డంతో, నాకు ఆ సంగతి గుర్తుకువచ్చి నీకు... చెప్పాలనుకునేంతలో ఒక వ్యక్తి బావిలో పడ్డాడు... నువ్వు నా మాట వినకుండా బావిలో దిగు... న్నావు. అసలు సంగతులు కనిపెట్టాలను... నేను వెళ్ళినట్లు వెళ్ళి, ఒక చెట్టు వెను... దాగాను. నువ్వు బావిలో దిగిన వెంటనే ఒ... వ్యక్తి చెట్టునుండి దిగి, నీ చొక్కా తీసుకు... పోతుండగా, నేను పట్టుకుని తీసుకువచ్చాను...

ఇద్దరూ తోడుదొంగలు ఒకడు బావిలో పడ... తాడు ఇంకొకడు మన వస్తువులు తీసుకుంటా... ఇప్పుడు నీకు అంతా అర్థమైందా. ఈ దొంగ... సంగతి కనిపెట్టాలని, నీతో వెళ్ళిపోతానని గట్టి... చెప్పాను. ఇక ఈ ఇద్దరిని మన గ్రామ... కొత్వాలుకు అప్పచెప్పాలి" అన్నాడు. చంద్రయ్య... తిరుపతయ్య తెలివికి ఆశ్చర్యపోయాడు.



ప్రోత్సాహం

- జొన్నకూటి మార్టిన్ ఫిన్‌లె, సికింద్రాబాద్

తన బండి ట్రబుల్ ఇవ్వటంతో లంచ్ అవర్లో సురేష్ కూడా శ్రీనివాస్ వెంట బయలుదేరాడు. ఇద్దరివీ పక్కపక్క ఇళ్ళే. పారడైజ్ చౌరస్తా దగ్గరకొచ్చేసరికి రెడ్‌సిగ్నల్ పడడంతో బైక్ ఆపాడు శ్రీనివాస్. అదే అదనుగా ఓ వ్యక్తి శ్రీనివాస్‌ని సమీపించి, "సార్, ఒక్కటంటే ఒక్కటి తీసుకోండి సార్. ఉదయంనించీ, ఒక్కటీ అమ్ముడుపోలేదు. బాగా ఆకలిగా వుంది ఒక్కటి తీసుకోండి సార్" బ్రతిమాలుతోన్న ధోరణిలో అడిగాడు చేతిలోని ఏర్ బడ్స్ పేకెట్‌ని అందిస్తూ.


"సరే... రెండివ్వు..." అంటూ బేరమాడకుండానే... ఇరవై రూపాయలు తీసి అందించాడు శ్రీనివాస్.

ఆ వ్యక్తి ఆనందంగా డబ్బులందుకుని రెండు పేకట్లిచ్చి వెళ్ళిపోయాడు.

"తైల సంస్కారం లేని ఆ జుట్టు... మాసిన బట్టలు... వాడి అవతారం చూసి కూడా నీకెలా కొనబుద్ధయింది? షాపులో కూడా ఇదే ధర! షాపులో కొంటే కనీసం షాపులో కొన్నామన్న తృప్తైనా వుంటుంది కదా" అన్నాడు సురేష్.

"నిజమే! ఇలాంటివాడు తేలిగ్గా అడుక్కోవచ్చు. కాని అతడాపని చేయటం లేదు. స్వల్ప పెట్టుబడితో... అమ్మకం ద్వారా వచ్చే లాభంతో... కష్టపడి బ్రతకాలనుకుంటున్నాడు. ఎవరూ అతడి దగ్గర కొనకపోతే అతడిలో కష్టపడే ఆలోచన నశించిపోతుంది. ఆకలి తీర్చుకోవడం కోసం అప్పుడు యాచనకు దిగవచ్చు. లేదా డబ్బవసరం కొద్దీ దొంగతనాలకు పాల్పడవచ్చు. ఈ రెంటిలో ఏది జరిగినా సమాజానికి కీడే కదా!? అతడి దగ్గర కొనడం అంటే - అతడిలోని కష్టపడే గుణాన్ని ప్రోత్సహించటమే." అన్నాడు శ్రీనివాస్.





కోడిగుడ్డు తీర్పు

పాడుపడివున్న కపిలేశ్వర దేవాలయాన్ని పునరుద్ధరించి, దానికి అనుబంధంగా ఓ ధర్మ సత్రాన్ని కూడా నిర్మించాలని నిర్ణయించు కున్నారు ఖడ్గ-పురవాసులు. అందుకోసం - కొంతమంది కమిటీగా ఏర్పడ్డారు. సుబ్బిశెట్టి, సుందరశెట్టి ఆ కమిటీకి ముఖ్యులుగా ఎన్నుకో బడ్డారు.

సుబ్బిశెట్టి మంచివాడు; అతడు న్యాయంగా వ్యాపారంచేస్తూ, దాన-ధర్మాలు చెయ్యడానికి ఎన్నడూ వెనుకాడేవాడు కాదు. పోతే - సుందర శెట్టి పరమ పీనాసి; కల్తీ వ్యాపారం చేసి లక్షలు సంపాయించాడు.

కమిటీ సభ్యులు ఆ ఊరిలోనే కాక, ఊరి చుట్టుప్రక్కలనున్న చిన్న చిన్న గ్రామాలకు పోయి, పెద్ద మొత్తంలో చందాలు వసూలు చేశారు. ఆ చందా డబ్బు ముఖ్యులైన సుబ్బిశెట్టి, సుందరశెట్టి వద్దనే వుంచబడ్డది. అయితే సుబ్బిశెట్టి డబ్బు పూర్తిగా సుందరశెట్టికే ఇచ్చేసి, ఖర్చులకి లిస్టు రాయించుకుని, అడిగినప్పుడు ఇమ్మన్నాడు. కపిలేశ్వర దేవాలయ పునర్నిర్మాణం మరోవైపు సుందరశెట్టి పర్యవేక్షణలో ధర్మసత్రం నిర్మాణం ప్రారంభమయింది.

దాని నిర్మాణం పూర్తి అయ్యేసరికి - కమిటీ అంతా సమావేశమై, జమా-ఖర్చుల లెక్కలు చూశారు. చివరికి ఆ లెక్కల్లో ఐదువేల రూపాయలు గల్లంతు అయినట్లు తేలింది. వారు డబ్బును సుబ్బిశెట్టి, సుందరశెట్టిల వద్ద వుంచారు కనుక, వారిని నిలదీసి అడిగారు. సుబ్బిశెట్టి - తాను ఆలయ నిర్మాణ పర్యవేక్షణ జరిపినా, జమ వచ్చి డబ్బు పూర్తిగా సుందరశెట్టి వద్దనే వుంచి, ఖర్చులకు డబ్బు లిస్టు రాసుకుని, అతనే తనకు ఇచ్చేవాడని అన్నాడు.

అందుకు సుందరశెట్టి రయ్యినలేచి, డబ్బు తనే ఇచ్చినా, తప్పుడు లెక్కలు రాసి, సుబ్బిశెట్టి అందులో ఐదువేల రూపాయలు కొట్టేశాడని ఫిర్యాదు చేశాడు. సమస్య తేలకపోవటంతో,

జి. రమ, శ్రీకాళహస్తి



కమిటీ సభ్యులు, సుబ్బిశెట్టి, సుందరశెట్టి - ఆ ఊరి న్యాయాధికారి వద్దకు వెళ్లారు. అయితే - న్యాయాధికారి కూడా ఆ తగువుకి పరిష్కార మార్గం చెప్పలేకపోయాడు.

అతని కుమారుడు శేఖరం మంచి తెలివి గలవాడు. పట్నంలో బి.ఎస్.సి. చదువుతూ సెలవులకు తన ఊరు వచ్చాడు. తండ్రి ద్వారా విషయం తెల్సుకుని తండ్రితో తాను యీ కేసు అచూకీ తీస్తానని ఆరోజు రాత్రి చప్పుడు చేయకుండా సుందరశెట్టి ఇంటి కిటికీ వద్ద నక్కాడు.

లోపలివారు ఫోంచేస్తున్నట్లున్నారు. "ఏమండీ! ఆ ఐదువేలు పెట్టి నాకు రవ్వల నెక్లెస్ చేయించండి!" అన్న స్త్రీ కంఠం వినిపించింది. కాసేపటికి అది సుందరశెట్టి భార్యదని గుర్తించాడు - శేఖరం. "అబ్బ గట్టిగా అరవమాకే! ఎవరైనా వింటే - కొంప మునుగుద్ది! ఈ గొడవ చల్లారనీ; తరవాత నెక్లెస్ గురించి ఆలోచిద్దాం!' అన్నాడు సుందరశెట్టి.

మర్నాడు న్యాయాధికారి, ఊరిపెద్దలు, కమిటీ సభ్యులు, ఊరిజనం, సుబ్బిశెట్టి, సుందరశెట్టి, శేఖరం కపిలేశ్వర దేవాలయం ముంగిట చేరారు. "మీరు నమ్మే ఈ కపిలేశ్వరుడే సుబ్బిశెట్టి, సుందరశెట్టి - యీ ఇద్దరిలో ఎవరు చందా డబ్బులో ఐదువేల రూపాయలు కాజేశారో తీర్పు చెబుతాడు - ఓ కోడిగుడ్డు ద్వారా!"

అందుకు అంతా ఐక్యకంఠంతో సరేనన్నారు. అందరూ అంగీకరించారు. కనుక తను అంగీకరించకపోతే. జనం తనని అనుమానిస్తారని అయిష్టంగా తలూపాడు సుందరశెట్టి. శేఖరం రెండు గ్లాసులతో నీటినీ ఓ కోడిగుడ్డునూ తెచ్చి, వాటికి పసుపు రాసి బొట్లు పెట్టాడు. సుబ్బిశెట్టిని, సుందరశెట్టిని ఆలయ మంటపంలో కూర్చోమని, తను వారి కెదురుగా కూర్చుని, ఒక గ్లాసుతో నీళ్ళను సుబ్బిశెట్టి ముందు మరో గ్లాసుతో నీళ్ళను సుందరశెట్టి ముందు వుంచి, గుడ్డును పువ్వుల ముందు వుంచాడు.

శేఖరం - సుబ్బిశెట్టి, సుందరశెట్టి చేత వారి ముందున్న గ్లాసులపై చేతులు పెట్టించి ప్రమాణం చేయమన్నాడు. వారు వేరు వేరుగా

చందాలోని ఐదువేల రూపాయలు తాము కాజేయులేదని ప్రమాణం చేశారు. శేఖరం పువ్వుల్లోని గుడ్డును చేతిలోకి తీసుకుని "నేను ఈ గుడ్డును మీ మీ గ్లాసుల్లో వేస్తాను. మీలో ఎవరి ప్రమాణం అబద్ధమైతే - అంటే ఎవరు ఐదువేల రూపాయలు కాజేస్తే -వారి ముందున్న నీటి గ్లాసులో ఈ గుడ్డు మునుగుతుంది. డబ్బును కాజేయని వారి ముందున్న నీటి గ్లాసులో వేస్తే - తేలుతుంది!" అన్నాడు.

శేఖరం చేతిలోని గుడ్డును ముందుగా సుబ్బి శెట్టి ముందున్న గ్లాసులో వేశాడు. విచిత్రం! అది నీటిలో పూర్తిగా మునగకుండా గ్లాసు అడుక్కు వెళ్లి, తిరిగి పైకి వచ్చి నిలిచింది. శేఖరం చూపుడు వ్రేలితో మళ్లీ దాన్ని నీటి అడుక్కి నొక్కాడు. కానీ, అది తిరిగి పైకి వచ్చి తేలసాగింది.

తరువాత అతడు దాన్ని తీసి సుందరశెట్టి ముందరున్న గ్లాసులో వేశాడు. అయితే, ఈ సారి అది మునిగిపోయింది. సుందరశెట్టి మొహం వివర్ణమయింది. అది చూడగానే అతడు నిజ[illegible] ఒప్పుకోక తప్పలేదు.

న్యాయాధికారి ఆ ఐదువేల రూపాయల[illegible] మరో ఐదు వేల రూపాయలు జరిమానా విధించ[illegible] సుందరశెట్టి వద్ద దాన్ని వసూలు చేసి, కమిటీ[illegible] సభ్యులకి అందజేశాడు. అయితే, తండ్రి అడిగి[illegible] మీదట 'కోడిగుడ్డు తీర్పు' ఆయనకి చెప్పా[illegible] శేఖరం.

"మంచి నీటిలో వేస్తే గుడ్డు తేలుతుంది. కా[illegible] అదే గుడ్డు ఉప్పునీటిలో వేస్తే మాత్రం మునుగు[illegible]తుంది. శేఖరం, సుందరశెట్టి ముందర మంచినీ[illegible] గ్లాసును, సుబ్బిశెట్టి ముందర ఉప్పు కలిపిన నీ[illegible] గ్లాసును వుంచాడు. అవి చూడటానికి ఒ[illegible] విధంగా వుండటం వల్ల ఎవరూ ఆ విషయం[illegible] సంతే హపడే వీలులేక పోయింది. దా[illegible] 'కపిలేశ్వరుని మహిమ' అనుకున్నాడు. పో[illegible] అతడు గ్లాసులకు పూసిన పసుపు, కుంకుమలు పూలు - కేవలం చూసే వారిని నమ్మించడానికే!"



కుక్కలు-పిల్లులు-కొన్ని విశేషాలు

పెంపుడు జంతువులలో కుక్క, పిల్లి ముఖ్యమయినవి. ఈ జంతువులకు సంబంధించిన విశేషాలు ఎన్నో వున్నాయి. అందు కొన్నిటిని చూద్దాం!

కుక్కలను డబ్బున్న మారాజులే కాదు, ప్రతివారూ పెంచుకునేందుకు ఇష్టపడతారు. అమెరికాలోనయితే ప్రతి అయిదుగురిలో నలుగురు కుక్కలను పెంచుతారు.

పల్లెలలో వుండే పెంపుడు కుక్కలకన్నా పట్టణాలలో వుండే పెంపుడు కుక్కలు చాలా కాలం బ్రతుకుతాయని ఒక సర్వేలో తెలిసింది.

కుక్క కళ్ళకు వర్ణ అంధత్వం వుంటుంది. దాని కంటిపైన మసకలా పొర వుండటం వల్ల అది రంగు వస్తువులను త్వరగా గుర్తించలేదు.

కుక్కలలో అతి పెద్ద కుక్క ఐరిష్ ఉల్ఫ్‌హౌండ్. ఎత్తుగా ఆవుదూడ అంత ఎత్తుంటుంది. అతి చిన్న కుక్క బసెంజి. మన అరచేతిలో వుంచుకోవచ్చు.

అంతరిక్షంలో తొలుతగా పంపబడ్డ జీవులలో కుక్క కూడా ఒకటి. రష్యాదేశం లైకా అనే కుక్కను అంతరిక్షంలోకి పంపింది.

మనుషులకు వచ్చే చెమట కుక్క శరీర చర్మం నుండి కాకుండా దాని నాలుక నుండి వస్తుంది. అందుకే అది ఎప్పుడూ వగరుస్తున్నట్లుంటుంది.

గ్రేహౌండ్ అనే జాతికుక్క అతివేగంగా పరిగెత్తగలదు. గంటకు 68 కిలోమీటర్ల వేగంలో పరిగెడ్తుందది.

ఇక పిల్లుల గురించి...

పిల్లులకు మనకున్న కళ్ళకు రెప్పలు వుండవు.

పిల్లులు కళ్ళలో టీప్టం లుసీడియం అనే పొర వుండటం, అది అన్ని వస్తువుల్ని మన కన్నా స్పష్టంగా చూడగలదు. చీకట్లోనైనా సరే!

పెంపుడు పిల్లులు 70% నిద్రకే సమయం కేటాయిస్తాయి. పిల్లి తన దవడను ఇతర జంతువులలాగా ప్రక్కకు తిప్పలేదు. పిల్లి 30 అడుగుల ఎత్తు నుండి పడినా దానికి ఏమాత్రం దెబ్బ తగలదు. దాని కాళ్ళకింద రబ్బరు తొడుగుల్లా వుండటం వలన. పిల్లులలో అతి చిన్న పిల్లి సింగపూరులో వున్నట్లు గిన్నిస్‌బుక్ రికార్డు చేసింది. దాని బరువు 2 కిలోగ్రాములేనట! పిల్లి అతి వేగంగా పరిగెత్తగలదు. గంట సమయంలో అది 20 కిలోమీటర్ల దూరం అవలీలగా పరిగెడుతుంది.

- టి. ప్రభాకరరావు, సికింద్రాబాద్

గోల్డెన్ గొరిల్లా



బి.వి. రాజశ్రీ

17 హాల్లో కూర్చుని వున్న బలదేవ్, "వినోద్! నానుండి నువ్వు తప్పించుకోలేవు. నిన్ను నావద్దకు ఎలా తీసుకురావాలో నాకు తెలుసు. రాత్రికి నీ సంగతి తేలుస్తాను" అనుకుని ఆటోని ముందుకు పోనిచ్చాడు.

సాయంత్రం ఆరుగంటలకు వినోద్, ప్రొఫెసర్‌ని చూడడానికి హాస్పిటల్‌కు వెళ్ళాడు. అప్పుడు శ్రీకాంత్ మేలుకొని వున్నాడు. వినోద్‌ని చూడడంతో ఆయన దగ్గర కూర్చోమన్నాడు. అప్పుడు అతని చుట్టూ నిల్చున్నవారు వెళ్ళిపోయారు. వినోద్ ఏడుస్తూ, "సార్ మీరు నన్ను రక్షించాలి. బలదేవ్ నన్ను చాలా కష్టపెడుతున్నాడు. మీరు జాగ్రత్తగా వుండాలి" అన్నాడు. అందుకు ఆయన గంభీర స్వరంతో "నువ్వేం భయపడకు వినోద్! నేను మరో వారం రోజులలో ఇక్కడ నుండి వచ్చే వరకు మా ఇంట్లో నీకు కావలసిన మందు ఇంకో బాటిల్ వుంది. అంతవరకు నువ్వు జాగ్రత్తగా ఉండు" అని ధైర్యం చెప్పాడు.



"చాలా థాంక్స్ సార్! నేను ప్రతిరోజూ మిమ్మల్ని హాస్పిటల్‌లో చూస్తూ వుంటాను. బలదేవ్‌కి తెలియకుండా ఒక హోటల్‌లో వుంటున్నాను. మిమ్మల్ని రేపు కలుస్తాను" అంటూ వినోద్ బయటికి నడిచాడు.


ఆటోలు దొరకనందున వినోద్ హోటల్‌కి నడిచి వెళ్లసాగాడు. అంతలో 'దొంగ, దొంగ' అన్న అరుపులు వినబడ్డాయి. వినోద్ వెనక్కి తిరిగి చూసేంతలో ఒక వ్యక్తి పెద్ద పర్సు వినోద్ చేతిలో పెట్టి, వేగంగా సందులో తిరిగి వెళ్ళిపోయాడు. వినోద్ అర్థంకాక పర్సుని పట్టుకొని, వెనక్కి తిరిగాడు. అప్పటికే దాదాపు ఇరవై మంది జనం అతన్ని చుట్టుముట్టారు. పరిస్థితి అర్థం చేసుకొన్న దొంగ "నేను దొంగను కాను. ఒక వ్యక్తి దీన్ని నా చేతిలో వదిలి, ఆ సందుగుండా పారిపోయాడు" అన్నాడు. వాళ్ళు అతని మాటలు నమ్మక కొట్టబోయారు. అంతలో పోలీస్ జీప్ వచ్చి వారి ముందు ఆగింది.





జీపులోంచి క్రిందికి దిగిన ఇన్స్‌పెక్టర్ ఆ గుంపులోకి వచ్చి, వినోద్ చెబుతున్నది వినకుండా, గట్టి రెండు తగిలించి, "రాస్కెల్, నీ ముఖం చూస్తుంటే దొంగలా వున్నావు. నువ్వు చెప్పే బూటక మాటలు నేను నమ్మాలా? ముందు స్టేషన్‌కి నడువ్" అంటూ బలవంతంగా జీప్‌లోకి ఎక్కించా ఆ తరువాత జనం ఎవరి దారిన వారు వెళ్ళిపోయారు.

పోలీస్ స్టేషన్‌కు వెళ్ళిన తరువాత వినోద్, తనకి ప్రొఫెసర్ చంద్రకాంత్ బాగా తెలుసుని కావాలంటే హాస్పిటల్‌కి వెళ్ళి కలుసుకోమని చెప్పాడు. అది విని ఇన్స్‌పెక్టర్ ఒక పోలీస్‌ను హాస్పిటల్ పంపించాడు. గంట తర్వాత ఆ పోలీసు తిరిగి వచ్చి, చంద్రకాంత్ నిద్రలో వున్నారని, తెల్లవారి చూస్తామన్నాడు. తెల్లవారే వరకు వినోద్‌ని లాకప్‌లో వుంచమని చెప్పి ఇన్స్‌పెక్టర్ వెళ్ళిపోయాడు. వినోద్ ఎంత చెప్పినా ఎవ్వరూ వినలేదు. వినోద్ విచారంతో లాకప్ గదిలో కూర్చున్నా నిస్సహాయంగా.





అర్ధరాత్రయింది. బలదేవ్ పదిమంది అనుచరులతో వినోద్ బసచేసిన హోటల్‌కి వచ్చాడు. రాత్రి సమయం కావడంతో అందరూ నిద్రపోతున్నారు. బలదేవ్ అనుచరులతో వేగంగా రిసెప్షన్‌లోకి వెళ్ళి నిద్రపోతున్న వ్యక్తిని లేపి, వినోద్ పేరు, వివరాలు చెప్పి, అతని గది నెంబర్ చెప్పమన్నాడు. అతను భయంతో చెప్పాడు. వెంటనే అందరూ ఆ గది దగ్గరకు వెళ్ళి తలుపులు కొట్టసాగారు. వినోద్ లోపల వుంటే కదా తెరవడానికి. అంతలో మేనేజర్ పోలీసులకు ఫోన్ చేసాడు.

బలదేవ్ అనుచరులు కోపంతో గది తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్ళారు. కానీ గదిలో ఎవ్వరూ లేరు. అది చూసి బలదేవ్, "అరె! వినోద్ తప్పించుకున్నాడు. నేను వస్తున్నట్టు తెలిసినట్టుంది" అనుకొని, కిటికీ నుండి బయటికి చూసాడు. హోటల్ ముందు ఆగిన పోలీస్ జీపులోంచి పోలీసులు దిగసాగారు. అంతే మరుక్షణం బలదేవ్, "పోలీస్" అని గట్టిగా అరిచాడు. **(ఇంకావుంది)**




క్రైమ్ కథల 65

హంతకులున్నారు జాగ్రత్త!

"హంతకులు ముగ్గురూ చెఱశాల నుండి తప్పించుకుని, నగరంలో ఎక్కడో దాగి వున్నారు. అందువలన నగర ప్రజలు చాలా జాగ్రత్తగా వుండండి; కొత్తగా మీ ఇంటికి వచ్చినవారి మీద మాత్రం అనుమానం కలిగిన వెంటనే పోలీసులకు తెలపండి!" అన్న రేడియో వార్తలు వింటున్న రామ్మూర్తి, "పార్వతీ! ఇలారా!" అని కేకేసాడు.

"పొద్దుటే ఏమిటీ గావుకేకలు! వంటగదిలో నా పని నన్ను చేసుకోనివ్వరు కదా! ఇప్పుడేగా కాఫీ తెమ్మన్నారు అంతలోనే గుండెలు హ

-: బి.ఆర్. వరదరాజులు :-



...లెత్తెలా ఆ గావుకేకలేంటి? ఒక్క నిమిషం ఆగండి కాఫీని కప్పులో పోసుకుని వస్తున్నాను" అని చేతిలో కాఫీ పట్టుకుని రుసరుసలాడుతూ పార్వతి వచ్చింది.

"కారణం లేనిదే నిన్నెందుకు పిలుస్తాను? ఇందాక రేడియోలో వచ్చిన వార్తలు నీకు లోపల వినబడ్డాయా?" అంటూ రామ్మూర్తి కాఫీ కప్ అందుకున్నాడు.

"ఎందుకు వినబడలేదు- ఎవరో హంతకులు పారిపోయారట కదా! ఏం...వాళ్ళు మనింట్లోకి వస్తారని భయమా?" అంది హేళనగా చూస్తూ పార్వతి.

"ఓసి పిచ్చి మొద్దూ! ఎంత ముఖ్యం కాకపోతే, ఆ సంగతి రేడియోలో ఎందుకు చెప్తారు? కాలం చెడిపోయింది; ఇంటి పరిసరాల్లో వున్న వారిని నమ్మకూడదు. అలాంటిది మన కర్మ కాలి ఆ హంతకులు మనింట్లోకి వస్తే ఏం చేస్తాం? అందువల్ల నేను ఆఫీసుకి వెళ్లిన తరువాత నువ్వు జాగ్రత్తగా వుండాలి. ఎవరు వచ్చినా తొందరపడి తలుపులు తెరవ కూడదు- ఇంకా కరెంట్ బిల్లు వాళ్ళమని, రేషన్‌కార్డు తనిఖీ ఆఫీసరులమని వస్తారు... జాగ్రత్త! ఎవరినీ నమ్మకూడదు!" అన్నాడు రామ్మూర్తి.

"చూడండీ! నేను చిన్న పిల్లను కాను. నా జాగ్రత్తలో నేనుంటాను. మీరు ఇంకా ఉపన్యాసం చేస్తూవుంటే, ఆఫీస్‌కు టైమ్ అవుతుంది. తొందరగా లేవండి!" అంటూ పార్వతి వంట గది వైపు నడిచింది.

తొమ్మిది గంటలకు రామ్మూర్తి ఆఫీస్‌కి వెళ్ళే ముందు భార్యకు జాగ్రత్తను గురించి పదినిమిషాలు ఉపన్యాసం ఇచ్చి నెమ్మదిగా వెళ్లాడు.

గంట తర్వాత పార్వతి వంట గదిలో ఏదో పనిచేసుకుంటూ వుండగా, వీధి తలుపులు ఎవరో తడుతున్న శబ్దం వినబడగానే గబగబా అటు వచ్చింది.

తలుపుకున్న గొళ్ళెం తెరవడానికి చేయి పెట్టిన పార్వతికి, ఉదయం భర్త ఇచ్చిన చిన్న ఉపన్యాసం గుర్తుకు వచ్చి, "ఎవరది?" అని గట్టిగా అరిచింది. "మేం రేషన్ ఆఫీస్ నుండి వస్తున్నాం, మీ రేషన్‌కార్డు లోని [illegible] వ్రాసుకుపోడానికి వచ్చాం. కొంచెం తలుపు తెరుస్తారా?" అని బయటనుండి [illegible]

ఆ మాటలు వినడంతో [illegible] మాటలు గుర్తుకు వచ్చింది.

మెల్లగా తలుపుకున్న చిన్న కంత గుండా బయటికి తొంగి చూసింది

బయట ముగ్గురు వ్యక్తులు [illegible] వున్నారు. ఒకడి చేతిలో చిన్న [illegible] వుంది.

"[illegible] హంతకులు కాదు కదా! నేను తలుపు [illegible] తెరవకూడదు!" అని మనసులో [illegible] పైకి "ఆయన ఆఫీసుకు వెళ్ళారు. [illegible] తరువాత రండి!" అని [illegible] అరిచింది.

"మేం తిరిగి రావటానికి వీలు కాదండీ! మీరు మీ రేషన్‌కార్డు [illegible] [illegible]" అన్నారు. "ఇంట్లో [illegible] దయ చేసి [illegible]" అని, లోపలికి పార్వతి వెళ్ళ[illegible] తరువాత [illegible] కంతలో నుండి బయటికి [illegible] బయట ఎవరూ లేరు.

"అమ్మయ్య, వెళ్ళిపోయారు [illegible] నెంత బెదిరిపోయాను?" అనుకుంది.

'దడ దడ' మన్న తలుపు [illegible] శబ్దంతో [illegible]లో వున్న పార్వతి [illegible] లేచి, టైం చూసింది, మధ్యాహ్నం [illegible] గంటలవుతుంది.

"ఈ సమయంలో ఎవరు [illegible]?" ఆలోచిస్తూ తలుపు దగ్గరికి [illegible] "[illegible] వారెవరు?" అని అడిగింది. [illegible] బయటనుండి [illegible] కానీ తలుపు [illegible] కొట్టడం [illegible] పార్వతి అనుమాన[illegible] చిన్న కంతలో నుండి బయటికి చూసింది.



కాకీ దుస్తులు, చింపిరి జుట్టు, పెద్ద మీసాలతో ఒక వ్యక్తి నిలబడి వున్నాడు. వాడిని చూసి అనుమానం కలిగిన పార్వతి తలుపు దగ్గర నిలిచి, "ఎవరు నువ్వు? ఏం కావాలి? జవాబు చెప్పకపోతే తలుపు తెరవను!" అని అరిచింది.

కాని, బయటి నుండి ఏ మాటలూ వినిపించలేదు.

మరలా పార్వతి ఎదుట చూసింది. ఆ వ్యక్తి ఇంటి ప్రక్కనున్న కిటికీ తలుపు తెరవడానికి ప్రయత్నిస్తున్నాడు.

పార్వతికి అతనిపై అనుమానం కలిగింది. "వీడు ఖచ్చితంగా ఆ పారిపోయిన దొంగల్లో ఒకడే. సందేహం లేదు. మిగిలిన ఇద్దరూ ఎక్కడో దాగి, వీడ్ని పంపినట్లున్నారు. నేను తలుపు తెరవకూడదు!' అని మనసులో అనుకుని లోపలికి వెళ్ళింది. అరగంట వరకు తలుపు ఆ వ్యక్తి తడుతూనే వున్నాడు.

అయినా, పార్వతి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] బలంగా కొట్టడం వినిపించి పార్వతి భయపడసాగింది.

[illegible] [illegible] దేవుళ్ళను ప్రార్థించసాగింది.

"పార్వతీ! తలుపు తియ్యి...నేను రామ్మూర్తిని!" అన్న మాటలు బయటి నుండి వినబడటంతో పార్వతి [illegible] పరిగెత్తుకు వెళ్ళి తలుపు తెరిచింది.

రామ్మూర్తి గబగబా లోపలికి వస్తూ 'ఏం పార్వతీ! అంత [illegible]?" అన్నాడు.

పార్వతి భయంతో అంతా చెప్పింది. [illegible] రామ్మూర్తిని గట్టిగా [illegible] [illegible] ఏడ్వసాగింది.

రామ్మూర్తి నవ్వుతూ, "పిచ్చిదానా! పొద్దున



వచ్చిన వాళ్ళు నిజంగా దొంగలే [illegible] నా స్నేహితుడు కూడా వచ్చి వున్నాడు. నాకు ఆఫీసుకు ఫోన్‌చేసి అంతా చెప్పాడు. ఆ తరువాత నేను ముఖ్యమైన ఫైలు ఇంట్లో మరిచాను. దాన్ని తీసుకురమ్మని ప్యూన్‌ని పంపాను. వాడిని చూసి, నువ్వు దొంగనుకుని బెదిరి తలుపు తీయలేదు!" అన్నాడు.

ఆ మాటలకు పార్వతి కోపంతో, "మరి వాడు మీ ప్యూన్ అయితే, నేను 'ఎవరు' అని అడిగినప్పుడు బదులు ఎందుకు చెప్పలేదు?" అన్నది.

రామ్మూర్తి నవ్వుతూ, "వాడికి చెవుడు. ఏ మాటలూ వినబడవు. అంతా సైగలతోనే మాట్లాడుతాడు. పాపం! వాడికి నీ మాటలు వినబడనందున తలుపు కొడుతూనే వుండి వుంటాడు. మరీ ఇంత అనుమానంతో వుండకూడదు!" అంటూ లోపలికి వెళ్ళిపోయాడు.

ఆ [illegible] రాత్రి, [illegible] నిద్రపోతున్న [illegible] [illegible] [illegible] రావడంతో [illegible] లేచింది.

తరువాత కొద్దిగా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దిగింది.

ఇంతలో మిద్దె మీద ఏదో [illegible] చప్పుడు వినిపించడంతో, భయంతో [illegible] పోయింది.

వెంటనే నిద్రపోతున్న భర్తను లేపి, "ఏమండీ! ఎవరో మన మిద్దె మీద [illegible] వున్న శబ్దం వినిపిస్తోంది" అన్నది.

బంగారంలాంటి నిద్రను పాడుచేసినందుకు రామ్మూర్తి విసుక్కుంటూ, "పార్వతీ! పీడకల కని వుంటావు. పిల్లి [illegible] [illegible] నిద్ర పాడుచేయకు!" అన్నాడు.

"మీ నిద్ర పాడుగానూ, ముందే [illegible]



[illegible]తి జాగ్రత్తలతో ఉపన్యాసమి[illegible] బుర్ర పాడుచేశావ్, [illegible] నేను భయపడుతూంటే, [illegible] ఎలా పడుతుంది? ముందు [illegible]!" అని పార్వతి అరిచింది.

ఆ అరుపుకు అతను [illegible] పైకి [illegible]. మరలా భార్య చెప్పింది విని, మంచం దిగాడు. పైన ఎవరో పడుతున్న చప్పుడు వినిపిస్తోంది

కాని రామమూర్తి తన భయాన్ని భార్య ముందు ప్రదర్శించడం ఇష్టంలేక, "ఏవో పిల్లులు తిరుగుతున్నట్టుంది- [illegible]? [illegible] పడుకుందాం!" అన్నాడు.

"ఏమండీ! బాగా [illegible] చప్పుడు వినిపిస్తుంటే, పిల్లులని అంటారేమిటి? వెళ్ళి చూడండి!' అన్న భార్య మాటలకు రామమూర్తి వణుకుతూ, "పార్వతీ! నేను ఒంటరిగా పైకి గతి ఏమవుతుంది?" అన్నాడు - దీనంగా [illegible] చూస్తూ.


"నిన్నెందుకు అనవసరంగా చంపుతాం!" [illegible] అటు చూసారు.

[illegible] నుండి ముగ్గురూ క్రిందికి [illegible]తున్నారు. వారి చేతుల్లో కత్తి, రివాల్వర్ వుంది.

"[illegible] హ...హం [illegible]గులు?" అన్నాడు రామమూర్తి.

"సరిగ్గా [illegible]. మా వలన మీకు ఏ [illegible] రాదు. కానీ మా సంగతి బయటి వారికి చెప్పారంటే, మీ ప్రాణాలు దక్కవు. మేము వారం రోజులు ఇక్కడే వుంటాం!" అన్నారు.

"మా ఇంట్లో చాలా మంది వస్తూ పోతూ వుంటారు. మీరు వేరే ఇంటికి వెళ్ళండి!"



అన్నాడు రామమూర్తి.

"మాకు ఈ స్థలం నచ్చింది. వారంరోజుల వరకు మీరు ఎవరినీ మీ ఇంటిలోకి రానివ్వకండి!.. ఊ... వెళ్ళి పడుకోండి! మేం ఈ వరండాలో పడుకుని నిద్రపోతాం!" అన్నారు.

దంపతులిద్దరూ భయపడుతూ మంచం వద్దకు నడిచారు.

మరునాడు రామమూర్తి ఆఫీస్‌కు వెళుతుంటే, హంతకులలో ఒకడు అడ్డువచ్చి, "రామమూర్తీ! ఆఫీస్‌కు వెళ్ళి నీ పని చేసుకుని రా... మా విషయం పోలీసులకు గాని, నీ మిత్రులకు గాని చెప్పావంటే...నీ భార్య ప్రాణాలతో వుండదు. ఈ సంగతి గుర్తు పెట్టుకో... నీతో ఎవరినీ ఇంటికి తీసుకు రాకూడదు!" అన్నాడు.


"అలాగే!" అంటూ రామమూర్తి బయటికి నడిచాడు

మధ్యాహ్నమైంది. తలుపు తడుతున్న శబ్దం విని పార్వతి తెరవడానికి వెళుతుంటే, హంతకులలో ఒకడు ఆపి, తలుపు సందులో నుండి బయటికి చూసాడు.

చిన్న పిల్లవాడు నిలబడి ఉన్నాడు

"బయట ఎవరో చిన్న పిల్లవాడు నిలబడి వున్నాడు. నువ్వు బయటికి వెళ్ళి, వాడిని పంపెయ్. మా సంగతి ఏమీ చెప్పకూడదు. నేను ఈ తలుపు వెనుక తుపాకీతో నిలబడి వుంటాను!" అని హెచ్చరించాడు.

పార్వతి భయంతో తలుపు తెరిచింది. బయట పక్కింటి పిల్లవాడు రాము నిలబడి




వున్నాడు.

"ఏం...రామూ!... ఏం కావాలి?" అన్న పార్వతితో రాము, "పిన్నీ! అవసరంగా పది రూపాయలు కావాలి. సాయంత్రం తిరిగి ఇచ్చేస్తాను!" అన్నాడు.

పార్వతి ఒక్కసారి వెనక్కి తిరిగింది. అతను తుపాకీతో నిలబడి వున్నాడు.

"రామూ! నా వద్ద డబ్బు లేదు. నాకు పని వుంది, తర్వాత రా!" అంటూ గబగబా లోపలికి వచ్చి పార్వతి తలుపు వేసుకుంది.

ఏమయింది ఆంటీకి! ఎప్పుడు నేను డబ్బులు అడిగినా ప్రేమగా ఇంట్లోకి పిలిచి ఏమి అవసరమో అడిగి డబ్బులిచ్చేది



ఇప్పుడేమో నన్ను ఇంట్లోకి కూడా పిలవకుండా తలుపేసుకుంది.

రాముకి ఆమె ధోరణి అర్థంగాక ఆశ్చర్యంతో తిరిగి పోయాడు.

ఆ రోజు రాత్రి పది గంటలకు తలుపు ఎవరో బలంగా తడుతుండగా అలవాటుగా తెరుద్దామని దంపతులిద్దరూ రాబోయారు.

అంతలో హంతకులలో 'రాబర్ట్' అనే వాడు అడ్డుపడి "ఇక్కడే ఆగండి!" అంటూ వెనక్కి తిరిగి, "శ్యామ్! తలుపు సందు నుండి బయటికి చూడు!" అన్నాడు.

శ్యామ్ తలుపు సందు నుండి బయటికి చూసి, "ఎవరో పెట్టెతో నిలబడి వున్నారు. ఏదో వూరి నుండి వచ్చినట్టున్నాడు!" అన్నాడు.

అంతలో పార్వతి గబగబా వెళ్ళి తలుపు సందులో నుండి బయటికి చూసి, "అయ్యో మా తమ్ముడు రాజా. నెల్లూరు నుండి వచ్చాడు. దయచేసి, వాడిని అనుమతించండి! మీ విషయం ఎవరికీ చెప్పడు" అన్నది.

"ఎక్కువ మాట్లాడకు...నువ్వు తలుపు తెరచి, ఏదో కారణం చెప్పి వాడిని తిప్పి పంపేయ్. లేదా నీ భర్త ప్రాణం దక్కదు" అంటూ డేవిడ్, పక్కనున్న రామ్మూర్తిని బలవంతంగా గదిలోకి లాక్కుపోయాడు.

మిగిలిన ఇద్దరూ వంట గదిలోకి వెళుతూ "ఏమైనా చెప్పావంటే, నీ భర్త ప్రాణాలు గుటుక్కుమంటాయి!" అని హెచ్చరించి పంపారు.

పార్వతి భయపడుతూ వెళ్ళి, తలుపు తెరిచింది. బయటి నుండి రాజా విసుగుతో "ఎంతసేపు తట్టేది? అంతలో నిద్రపోయారా?" కోపంగా అన్నాడు.

"అది సరేగాని, ఏమిటి సంగతి ఈ రాత్రి వేళ వచ్చావు?" అన్నది పార్వతి.

"ఈ వూరిలో మా స్నేహితుడి పెళ్ళి వుంది. దానికని వచ్చాను! ఇంతకీ బావ ఎక్కడ?" అన్నాడు రాజా.

"రాజా! ఆయన ఏదో కోపంతో వున్నారు. అందువలన నువ్వు ఇక్కడినుండి వెళ్ళిపో... నీకు తరువాత వివరంగా చెబుతాను!" అన్నది పార్వతి.

రాజా ఆ మాటలకు ఆశ్చర్యపోతూ, "అక్కా! నా మీద బావకి కోపం వుండదు. నేను వెళ్ళి మాట్లాడుతాను!" అంటూ లోపలికి అడుగు పెట్టబోయాడు.

"ఒరేయ్! నీ అక్కకి మేలు చేయాలని వుంటే, నీవు ఏమీ మాట్లాడకుండా, వెనక్కి తిరిగి వెళ్ళిపో, నన్ను కారణం అడగవద్దు!" అని పార్వతి గట్టిగా అనడంతో, రాజా ఆశ్చర్యంతో వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు.

పార్వతి తలుపు మూసింది.

విచారంతో ముందుకు వెళుతున్న రాజా, "ఏం జరిగిందీ ఇంట్లో? నేనంటే బావకి ఎంతో ఇష్టం. ఎన్నడూ లోపలికి వెళ్ళనివ్వలేదు?" అని ఆలోచించ సాగాడు.

వున్నట్టుండి అతనికి ఒకటి గుర్తుకొచ్చింది. తలుపు తెరవడానికి ముందు తనకి, లోపలి నుండి అక్క గొంతుతో పాటు మరో కొత్త మగ గొంతు వినబడింది. అతడెవరు? బావ అసలు లోపల వున్నారా? ఏదో రహస్యంగా వుంది అన్న అనుమానంతో ఇంటి వెనుక నుండి లోపలికి వచ్చి, తోటలో నుండి కిటికీ గుండా బాత్‌రూమ్‌లోకి దిగి, అక్కడ నుండి లోపల చూసాడు

వరండాలో అక్క బావ నిలబడి వున్నారు. వారి చుట్టూ ముగ్గురు తుపాకీలతో నిలబడి ఏదో మాట్లాడుతున్నారు.



'ఎవరు వారు? తన అక్క బావని ఎందుకు బెదిరిస్తున్నారు?' అని రాజా ఆలోచిస్తూ వారిని పరిశీలనగా చూడడంతో అతనికి ఉదయం పత్రికల్లోని పారిపోయిన ముగ్గురు హంతకుల ఫోటోలు చూసినట్లుగా గుర్తుకు వచ్చింది.

"ఓహో...వీరు హంతకులన్న మాట! తల దాచుకోడానికి ఇక్కడికి వచ్చి, మా అక్క, బావలని బెదిరిస్తున్నారా? వీరి ఆట కట్టించాలి!" అని అనుకుని మెల్లగా వచ్చిన దారి గుండా వెనక్కి వచ్చి, రాజా తిరిగి తన స్నేహితుడి ఇంటికి వెళ్ళిపోయాడు.

మరునాడు వివాహంలో రాజా వచ్చిన వారితో పరిచయం చేసుకుంటూ, సి.ఐ.డి విక్రమ్ తన



స్నేహితునికి ఏదో చుట్టమున్న సంగతి తెలుసుకుని, వెంటనే ఆయన్ని ప్రక్కకి తీసుకు వెళ్ళి అంతా వివరించి చెప్పాడు.

అంతా విన్న విక్రమ్, "హంతకులను అంత సులభంగా బంధించడానికి వీలు కాదు. వారికి ఏదైనా చిన్న అనుమానం కలిగినా, లోపలున్న మీ అక్క-బావకి అపాయం తప్పదు. అందు వలన ఈ సంగతి ఎవరికీ చెప్పకు. నాకు ఆ ఇల్లు చూపించు. నువ్వు వారం రోజులు ఇక్కడే వుండు. రా పోదాం!" అంటూ రాజుని బయటకు తీసుకువెళ్లాడు.

ఉతికిన గుడ్డలు ఆరవేద్దామని మెట్ల మీదికి వచ్చిన పార్వతి మీద ఏదో కాగితం చుట్ట పడడంతో అదిరిపోయి, ఏమిటాని విప్పి చూసింది.

"పార్వతి గారికి,

మీ ఇంట్లో ముగ్గురు హంతకులు దాగి వున్న సంగతి, మీ తమ్ముడు రాజు ద్వారా తెలిసింది.

మీరు భయపడకుండా ధైర్యంగా వుండండి. వారిని బంధించడానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయి.

సి.ఐ.డి. విక్రమ్"

అని వుంది.

పార్వతి ఆనందంతో ఎదురింటి మేడ మీదికి చూసింది.

ఒక యువకుడు చిరునవ్వుతో చేయి ఆడించి వెళ్ళిపోయాడు.

వెంటనే పార్వతి ఆ కాగితం ముక్కలుగా చింపి, వీధిలోకి విసిరింది.

అంతలో క్రిందనుండి డేవిడ్ పైకి వచ్చి, "ఎంత సేపు బట్టలు ఆరబెడుతున్నావ్? త్వరగా క్రిందికి దిగు!" అని అరిచాడు.

పార్వతి భయంతో త్వరగా తన పని ముగించుకుని క్రిందికి దిగింది.


డేవిడ్, క్రిందికి దిగకుండా చుట్టూ గమనించాడు.

సరిగ్గా అప్పుడే ఎదిరింటి మిద్దెమీద కళ్లజోడు యువకుడు తనని గమనించడం చూసి డేవిడ్ అతనికేసి కోపంగా చూసాడు.

ఆ యువకుడు నవ్వుతూ వెళ్ళిపోయాడు. దాంతో డేవిడ్‌కి కొంత అనుమానం కలిగింది. ఇన్నిరోజులు ఆ యువకుని అతను గమనించలేదు.

"ఎవరీ యువకుడు? పోలీస్‌కి సంబంధించిన వ్యక్తియా? ఇంతకు ముందు పార్వతి గుడ్డలు ఆరవేస్తున్నప్పుడు, మా సంగతి అతనికి ఏమైనా చెప్పి ఉంటుందా? ఇక జాగ్రత్తగా వుండాలి. ఈ ఇల్లు వదిలి ఎక్కడికైనా పారి పోవాలి. బొంబాయిలో నా స్నేహితులు చాలా మంది వున్నారు. అక్కడికి వెళ్లిపోయానంటే, నన్ను ఎవరూ ఏమీ చేయలేరు. ముందు ఈ సంగతి, నా మిత్రులకు చెప్పాలి!" అంటూ డేవిడ్ క్రిందికి దిగాడు.

అప్పుడే క్రింది నుండి పైకి రాబోతున్న, ఇద్దరూ, "ఏం డేవిడ్! కంగారుగా వున్నట్టు





న్నావ్?- ఏం జరిగిందేం?" అనడిగారు.

డేవిడ్ తన అనుమానాన్ని వారికి చెప్పాడు. అది విని వారు, "నువ్వన్నది బాగుంది. త్వరగా ఈ స్థలం వదిలి మనం పారిపోవాలి. ఈ దంపతులిద్దరినీ నమ్మకూడదు. రేపే మనం ఇక్కడి నుండి బొంబాయికి వెళ్లిపోదాం!" అన్నారు.

మరునాడు ఆదివారం.

రామ్మూర్తి ఆఫీసుకి వెళ్ళలేదు. ఇంటిలోనే ఉన్నాడు.

కొంతసేపైన తర్వాత డేవిడ్ తనను పిలిచి, "రాబర్ట్! నువ్వు రామ్మూర్తితో కలిసి రైల్వే స్టేషన్‌కి వెళ్ళి, బొంబాయికి మూడు టిక్కెట్లు తీసుకురా! జేబులో తయారుగా తుపాకీ ఉంచుకో! నిన్ను ఎవరైనా అనుమానిస్తే వెంటనే రామ్మూర్తిని చంపెయ్. జాగ్రత్తగా వెళ్ళి రా!" అన్నాడు.

రామ్మూర్తితో. రాబర్ట్ బయటకి వెళ్లి ఎదురుగా వస్తున్న ఆటోలో ఎక్కారు.

అంతా ఎదురింటి నుండి గమనిస్తున్న విక్రమ్, తయారుగా వున్న మోటారు సైకిల్ స్టార్ట్ చేసి, వారిని అనుసరించసాగాడు.

వేగంగా వెళ్ళిన ఆటో స్టేషన్ ముందు ఆగిన వెంటనే రాబర్ట్, రామ్మూర్తితో కలిసి టిక్కెట్టులిస్తున్న క్యూలో వెళ్లి నిలబడ్డారు. విక్రమ్ అంతా గమనించసాగాడు.

రాబర్ట్ చేతిని జేబులో పెట్టుకుని నడుస్తూండడం వలన, పిస్టల్‌తో రామ్మూర్తిని బెదిరిస్తున్నాడని విక్రమ్ గమనించి, మెల్లగా వారి వద్దకు వచ్చాడు.

"సార్, వంద రూపాయల నోటుకి చిల్లర వుందా?" అని రామ్మూర్తిని అడగడంతో చిల్లర లేదన్నాడు.

విక్రమ్ ప్రక్కన వున్న రాబర్ట్‌ని అడిగాడు. రాబర్ట్ చిల్లర ఇద్దామని జేబులోని తుపాకిని వదిలి పర్స్‌ను బయటికి తీసాడు.

ఇదే మంచి సమయం అనుకుని విక్రమ్ పిడికిలి బిగించి రాబర్ట్ ముఖం మీద బలంగా కొట్టాడు.

ఆ దెబ్బకి అతను ఎగిరి క్రిందపడి, జేబులోని పిస్టల్ తీయబోయాడు.

అంతలో విక్రమ్ ఎగిరి తన పిస్టల్, అతని తలకి ఆన్చాడు.

అంతలో దాగి వున్న పోలీసులు గబగబా పరుగెత్తుకు వచ్చి, రాబర్ట్‌ను బంధించారు.

అంతా గమనిస్తున్న రామ్మూర్తి భయంతో వణకసాగాడు. విక్రమ్ అతని వద్దకు వచ్చి, "రామ్మూర్తి! మీరు భయపడకండి! మీకు ఏ అపాయం జరగదు. మిగిలిన ఇద్దరినీ పట్టుకోడానికి పథకం వేసాను. నాతో రండి! మీకు అంతా వివరంగా చెబుతాను!" అంటూ తనతో తీసుకుపోయాడు.

నాలుగు గంటల తరువాత తలుపు తట్టడం విని డేవిడ్ అలవాటుగా సందులో నుండి చూసాడు.

బయట రామ్మూర్తి తలకి, చేతులకి కట్టు కట్టుకుని వున్నాడు.

డేవిడ్ ఆశ్చర్యపోతూ తలుపు తెరిచాడు. రామ్మూర్తి నెమ్మదిగా లోపలికి రావడంతో, తలుపు మూసి, "రామ్మూర్తి! ఏం జరిగింది? రాబర్ట్ ఎక్కడ?" అనడిగాడు.

'మేం వెళుతున్న ఆటో వేగంగా వస్తున్న లారీని గుద్దుకుంది. డ్రైవర్ అక్కడే చని పోయాడు. నాకు, రాబర్ట్‌కు బాగా దెబ్బలు తగిలాయి. ఇద్దరినీ వెంటనే గాంధి హాస్పిటల్‌లో చేర్చారు. రాబర్ట్‌కి బాగా రక్తం పోయింది. అతనికి రక్తం ఎక్కిస్తున్నారు. నన్ను బయటికి వెళ్ళవద్దన్నారు. నేను రాకపోతే, మీకు సంగతి



తెలియక కంగారు పడతారని, నొప్పిగా వచ్చేసాను" అన్నాడు.

"నాకు అనుమానంగా వుంది. రామ...
నిజం చెప్పు. ఏదైనా నాకు పేచీ వేస్తున్నా...
కోపంగా అడిగాడు డేవిడ్.

"మీకు అనుమానంగా. వుంటే ...
హాస్పిటల్‌కు వెళ్ళి, రూమ్ నెం. నాలు...
చూడండి! రాబర్ట్ ఏ స్థితిలో వు...
తెలుస్తుంది. నేను ఎందుకు మీకు అబ...
చెప్పాలి!" అని రామ్మూర్తి విసుక్కున్నా...

"శ్యామ్! ఈ సంగతి వెంటనే తేల్చే...
నువ్వు వెంటనే గాంధీ హాస్పిటల్‌కు

రూము నెం. నాలుగులో రాబర్ట్ వున్నాడా అన్నది చూసిరా! అంతవరకు నా తుపాకీ వీరిద్దరిని గురి చూసి వుంటుంది. ఏదైనా తికమక జరిగి వుంటే, వీరిని చంపేస్తాను. నువ్వు జాగ్రత్తగా వెళ్ళు!" అన్నాడు.

"డేవిడ్ నేను ఒంటరిగా వెళితే, నాకు అపాయం కలగొచ్చు, అందువలన నా వెంట పార్వతిని తీసుకువెళతాను! పది నిమిషాలలో తిరిగి వస్తాను!" అంటూ శ్యామ్, గదిలో వున్న పార్వతిని తీసుకుని, బయటికి వెళ్లాడు.

గాంధీ హాస్పిటల్ చేరిన శ్యామ్, పార్వతి ముందుగా బయట రిసప్షన్‌లోకి వెళ్ళి, రాబర్ట్ గురించి అడగడంతో, వాళ్లు రాబర్ట్ అనే వ్యక్తి రూమ్ నెం. నాలుగులో వున్నారని చెప్పడంతో- శ్యామ్, పార్వతి ఆ గది వద్దకి వెళ్ళారు.

గది బయట ఎవ్వరూ లేరు. శ్యామ్ లోపలికి చూసాడు.

ఎవరో మంచం మీద అటు వైపు తిరిగి ఎడుకుని వున్నాడు.


శ్యామ్ మంచం వద్దకు వెళ్ళి, "రాబర్ట్" అని పిలిచాడు. మరుక్షణం మంచంమీద పడుకుని వున్న విక్రమ్ చటుక్కున తిరిగి చేతిలో వున్న పిస్టల్ శ్యామ్‌కు గురిపెట్టి "కదలొద్దు, కదిలావంటే కాల్చేస్తాను" అని అరిచాడు.

శ్యామ్ ఏం చేయాలో ఆలోచిస్తున్నంతలో బయటి నుండి పోలీసులు లోపలికి వచ్చి శ్యామ్‌ను బంధించారు.

పార్వతి ఏం చేయాలో తెలియక భయపడుతూ, "అయ్యో! మా ఇంట్లో వున్న డేవిడ్, మా ఆయనకి ఏదైనా అపాయం తలపెట్టబోతాడు!" అన్నది.

"మీరు భయపడకండి, నేను చెప్పినట్లు చేయండి. వాడిని సులభంగా పట్టేయవచ్చు!" అని విక్రమ్. ఆమెను తీసుకుని బయటికి నడిచాడు.

కొంతసేపటికి పార్వతి, విక్రమ్‌తో తన ఇంటి



ముందుకు వచ్చింది. వారితో వచ్చిన పోలీసులు ఇంటి చుట్టూ వెళ్లి దాక్కున్నారు. విక్రమ్ వెనక్కి తిరిగి పార్వతికి సైగ చేసాడు.

పార్వతి మెల్లగా తలుపు తట్టింది.

డేవిడ్ సందులో నుండి చూసి, తలుపు తెరచి, "పార్వతీ! శ్యామ్ ఎక్కడ?" అన్నాడు.

అంతలో పార్వతి తలని గట్టిగా పట్టుకుని, "అమ్మా!" అని పెద్దగా అరిచి క్రిందపడి మెలికలు తిరిగిపోసాగింది.


డేవిడ్‌కు ఏమీ అర్థం కాలేదు- ఎందువలన పార్వతి పడ్డదో! ఆమెను లోపలికి ఎలా తీసుకుపోవాలి? ఎవరైనా అంతలో వచ్చారంటే తనకి ప్రమాదం తప్పదని తలచి, "రామ్మూర్తి! త్వరగా వెళ్ళి, పార్వతిని ముందు లోపలికి లాగు!" అన్నాడు.

"పార్వతి కేమైంది?" అని రామ్మూర్తి అరుస్తూ బయటికి వెళ్ళాడు.

అంతలో గోడ ప్రక్కగా వున్న విక్రమ్, రామ్మూర్తిని తన వైపుకి లాగాడు. అది గమనించిన పార్వతి చటుక్కున లేచి, ప్రక్కకి పరిగెత్తింది.

అది చూచిన డేవిడ్ చటుక్కున తలుపులు మూసి, "మోసపోయాను! పోలీసులు ఇంటి చుట్టు వచ్చినట్టుంది. ఈ దంపతులు నన్ను మోసం చేసారు!'" అని అనుకున్నాడు.

అంతలో బయటినుండి, "డేవిడ్! నీ మిత్రులు మాకు లొంగిపోయారు, ఇక నువ్వు తప్పించుకోలేవు. మర్యాదగా మాకు లొంగిపో!"



అని విక్రమ్ అరిచాడు.

డేవిడ్‌కు పోలీసులకు లొంగిపోడానికి ఇష్టం లేదు, ఇక అతనికి తప్పించుకోడానికి మార్గం లేదు.

"ఛీ...నా మిత్రులు పోలీసులకి దొరికి పోయారు. వారికి నేను దొరికితే చిత్రహింసలు పెట్టి, ఉరిశిక్ష విధిస్తారు. వారి చేతిలో లొంగిపోయి చావడం కన్నా, ఆత్మహత్య చేసుకోవడమే మంచిది!" అని డేవిడ్ పిస్టల్ తీసి, తన చెవి దగ్గర గురిగా పెట్టుకున్నాడు.

విక్రమ్‌కి అనుమానం కలిగి. "తలుపులు బద్దలు కొట్టండి!" అని ఆజ్ఞాపించాడు.

మరుక్షణం పెద్దగా తుపాకీ పేలిన శబ్దం వినిపించడంతో అందరూ ఆశ్చర్యపోయారు.

పోలీసులు తలుపులు బద్దలు కొట్టి లోపలకి ప్రవేశించారు.


లోపల నేలమీద డేవిడ్ పడి వున్నాడు. తల నుండి రక్తం కారుతున్నది.


"పాపం! మనకి లొంగిపోవడం ఇష్టం లేక, తనే ఆత్మహత్య చేసుకున్నాడు" అన్నాడు విక్రమ్.

అంతలో పోలీసులు అతని శవాన్ని బయటికి తీసుకువెళ్ళారు.

లోపలికి వస్తున్న రామ్మూర్తి, పార్వతిలను చూసి, "మీరు ఈ నాలుగు రోజులు చాలా కష్టపడ్డారు. ఇక హంతకుల పీడ వదిలింది" అంటూ విక్రమ్ బయటికి నడిచాడు.

రామ్మూర్తి, పార్వతి, "అమ్మయ్యా! ఇప్పటికి ఈ హంతకుల పీడ వదిలిందన్న మాట! ఈ నాలుగు రోజులు క్షణం క్షణం భయంతో, ఎప్పుడు ఏది చేస్తారో తెలియక ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని బ్రతకాల్సిన పరిస్థితిని తీసుకొచ్చారు. వాళ్ళు మనింట్లో ఉన్నంత సేపు నరకాన్ని అనుభవించాం! ఇక మనం సంతోషంగా వుండవచ్చు!" అంటూ తలుపులు మూసాడు.





(విశాలపుర యువరాజుని రాజగురువు కత్తితో పొడిచి, కొండమీద నుండి లోయల్లోకి తోయించాడు. ఆ సంగతి తెలుసుకున్న మంత్రి యువరాజును రక్షించి, రహస్యంగా తన ఇంట్లో వైద్యులను పిలిపించి చికిత్స చేయించసాగాడు. యువరాజు కనబడలేదని మహారాణి బెంగపడడంతో, మంత్రి యువరాజును తీసుకువస్తానని చెప్పి బయలుదేరాడు. దారిలో రాజగురువు అనుచరులు వచ్చి అడ్డగించడంతో యువరాజు పోలికతోవున్న మనోహర్ మంత్రిని రక్షించి, ఆయనతో రాజ్యానికి బయలుదేరాడు.)

3

అంతఃపురానికి వచ్చిన రాజగురువు, మహారాణి ప్రక్కన వున్న యువరాజును చూసి, "ఏయ్, ఎవరు నువ్వు?" అనడిగాడు.

మంత్రి నవ్వుతూ, "రాజగురూ! ఏమిటి యువరాజును చూసి ఎవరని అడుగుతున్నారే! మీకేం మతిపోయిందా?" అన్నాడు.

"అది కాదు...యువరాజు కొండ మీది నుండి దొర్లి చనిపోయాడని మాశిష్యులు..." అని రాజగురువు అంటుండగా, మంత్రి, "మీరు భలేవారే! స్వయంగా యువరాజు మీ కళ్ల ముందుంటే, ఎవరో శిష్యుల మాట నమ్మ

బి.ఆర్. వరదరాజులు, మద్రాసు



తున్నారె!" అన్నాడు.

మరలా రాజగురువు ఏదో చెప్పడానికి నోరు తెరిచేంతలో మహారాణి, "యువరాజు నిజంగా దేశాటనకు బయలుదేరి వెళ్ళి, ఇప్పుడే వచ్చాడు. మేం నమ్ముతున్నాం. ఇక ఎవరి మాటలు-మాకు అనవసరం!" అంటూ లోపలికి వెళ్ళి పోయింది.

తరువాత మంత్రి, "యువరాజా! మీరు మీ గదిలోకి వెళ్ళి విశ్రాంతి తీసుకోండి!" అన్నాడు.

అందుకు మనోహర్ ఆశ్చర్యపోతూ, "నా... గదా' ఎక్కడుంది?" అనేంతలో మంత్రి నవ్వుతూ, "యువరాజా! మీరు వారం రోజుల్లో అంతా మరిచారా? రండి, మీ గదిని చూపిస్తాను!" అంటూ మనోహర్‌ని లోపలికి తీసుకుపోయాడు మంత్రి.

అంతా గమనిస్తున్న రాజగురువు, "ఇక్కడ ఏదో సంగతి జరుగుతూంది. దాన్ని గమనించాలి. నాకు తెలిసినంతవరకు యువరాజు చనిపోయాడు, నా కళ్ల ముందరే నా శిష్యులు కొండమీది నుండి యువరాజును క్రిందికి తోసారు. చనిపోయిన యువరాజు ఎలా బ్రతికి వచ్చాడు? లేక మంత్రి ఏదైనా నాటకం ఆడుతున్నాడా? ఈ రాత్రికే అంతా తేల్చుకోవాలి" అని మనసులో అనుకుంటూ నడిచాడు.

అర్ధరాత్రయింది. మనోహర్ యువరాజులా దుస్తులు వేసుకున్నా, ఆ పట్టు పరుపు మీద నిద్రపోలేకపోయాడు. అతడికి నేలమీద పడుకునే అలవాటు.

అందువలన నిద్రరాక పరుపు మీద అటూ ఇటూ పొర్లసాగాడు.

వున్నట్టుండి ఏదో అలికిడి కావడంతో చటుక్కున లేచాడు. అంతలో పరుపు వెనుక నుండి ఒక వ్యక్తి మనోహర్ మెడకు కత్తిని ఆన్చి "మర్యాదగా చెప్పు, ఎవరు నువ్వు? యువరాజు వేషంలో ఎందుకు వచ్చావు?" అన్నాడు.

మనోహర్ భయపడకుండా, "నువ్వు ఈ రాజ్యానికి కొత్త దొంగలా వున్నావే? నేను యువరాజునే. యువరాజుని కాదని అంటున్నావే కనుక ముందు బయటికి నడువ్!" అన్నాడు.

అందుకా వ్యక్తి నవ్వుతూ, "నువ్వు రాజ్యంలో అందరినీ నమ్మించవచ్చు కానీ, నన్ను ఏమార్చలేవు. మేము యువరాజును చంపి కొండ మీది నుండి క్రిందికి తోసాం. మా కళ్ళ ముందర చనిపోయిన యువరాజు ఎలా బ్రతికి వచ్చాడు? నీ కట్టు కథలు అలా ఆపి, వెంటనే నువ్వు ఎక్కడి నుండి వచ్చావో, అక్కడికి వెళ్ళిపో, లేదా నీ ప్రాణాలు గాలిలో తేలి పోతాయి" అన్నాడు.

"మీరు రాత్రులందు నన్ను నిద్రపోకుండా విసిగిస్తారని, వాడిని అక్కడ వుంచాను!" అన్నాడు మనోహర్.

"వాడెవడు?" అంటూ ఆ వ్యక్తి ఆశ్చర్యపోతూ వెనక్కు తిరిగాడు.

అవకాశం కొరకు ఎదురుచూస్తున్న మనోహర్, తడాల్న వాడి కత్తిని ఎగరగొట్టి, మెడమీద ఒక గట్టి దెబ్బ ఇచ్చాడు.

ఆ దెబ్బకు తట్టుకోలేక వాడు 'అబ్బా' అంటూ క్రింద కూలబడ్డాడు.

మనోహర్ అతని వద్దకు వెళ్ళి, "ఎవరు నువ్వు? నిన్ను ఇక్కడికి పంపినదెవరు? మర్యాదగా చెప్పు, లేదా- నీ కత్తితోనే నీ ప్రాణాలు తీస్తాను!" అన్నాడు.

ఆ వ్యక్తి గభాల్నలేచి, మనోహర్‌ను ప్రక్కకి తోసి, కిటికీ గుండా క్రిందికి దూకాడు.

మనోహర్ పరుగెత్తుకు వచ్చి చూసాడు.



క్రింద ఆ వ్యక్తి రక్తపు మడుగులో చనిపోయి వున్నాడు. "ఇక మీదట చాలా జాగ్రత్తగా సంచరించాలి" అనుకుంటూ మనోహ పడుకున్నాడు.

వారంరోజులు గడిచింది. మహారాణి మనోహర్, మంత్రిగారు ఏదో ముఖ్యమైన సంగతి గురించి మాట్లాడుకుంటున్నారు.

అంతలో రాజగురువు సుడిగాలిలా దూసుకొ వచ్చాడు. అందరూ ఆశ్చర్యంతో ఆయనకే చూసారు.

"యువరాజా! నువ్వు వచ్చి వారంరో లైంది. కానీ ఇంతవరకు నీ ప్రియ స్నేహితుడ



'రాజా'ని ఎందుకు కలవలేదు?" అన్నాడు రాజగురువు.

మనోహర్‌కు, యువరాజు మిత్రుడు రాజా ఎవరో తెలియక మంత్రికేసి చూసాడు.

మంత్రిగారికి అప్పుడు గుర్తుకు వచ్చింది. యువరాజు ప్రియ మిత్రుడు సింహమని, దాన్ని చిన్న వయసు నుండి తాను పెంచి, రాజా అని పేరు పెట్టుకున్నాడు. అది బాగా పెద్దదయిన తరువాత, బోనులో పెట్టించి, కందకంలో వుంచాడు. అది యువరాజు తప్ప ఎవరు వచ్చినా చంపేస్తుంది. అందువలన దాన్ని చాలా జాగ్రత్తగా సరియైన కావలాతో వుంచారు. ఆ సంగతి మంత్రి మనోహర్‌కి చెప్పడానికి మరిచాడు.

మంత్రి మనోహర్ దగ్గరికి వెళ్ళి, "ఏమిటి యువరాజా! మరిచినట్లు నటిస్తున్నారు, రాజ గురువు మీ మిత్రుడు సింహం గురించి చెబుతున్నారు. దానితో మీరు కుక్కపిల్లతో ఆడుకున్నట్టు ఆడుకునేవారు కదా! వారం రోజులుగా దాని సంగతి మరిచారా?" అన్నాడు.

మనోహర్ తమాయించుకుని, "అదికాదు మంత్రిగారూ! నాకు అన్నీ బాగా గుర్తున్నాయి. కానీ రాజగురువుగారు నేను మరిచిపోయినట్లు ఎందుకు గుర్తుచేస్తున్నారు? నేను రేపు వెళ్ళి రాజాని కలవాలని అనుకుంటున్నా" అన్నాడు.

రాజగురువు, "రేపు ఎందుకు యువరాజా! ఈరోజు మీరు కలవాలి, నాకు ఎదో కొంత అనుమానంగా వుంది" అన్నాడు.

అంతలో మహారాణి, "యువరాజా! రాజ గురువు పూర్వం నుండీ నీమీద అనుమానంగానే వున్నారు. నీ మిత్రుడ్ని కలవడానికి రేపు ఎందుకు- ఈరోజే వెళ్ళి కలువు. గురువుగారి అనుమానం తీరుతుంది!" అన్నది.

అంతలో ఎవరో మంత్రిగారిని బయటి నుండి పిలవడంతో, ఆయన లేచి, "యువరాజా! నాకోసం ఎవరో వచ్చారు. నేను వారితో మాట్లాడి వస్తాను" అంటూ బయలుదేరి వెళ్లాడు.

మనోహర్ గుండెల్లో రాయి పడ్డట్టయింది. మహారాణి, రాజగురువు తనని సింహంతో కలవ మంటున్నారు. ఈ సమయంలో సహాయం చేయడానికి మంత్రి తనకు తోడు లేడు. ఏం చేయాలో తెలియక తికమక పడ్డాడు.

అంతలో రాజగురువు లేచి, "యువరాజా! పోదామా?" అంటూ మనోహర్‌ని బలవంతంగా బయటికి తీసుకుపోయాడు, మహారాణి వెనుకనే నడిచింది

అందరూ ఆ పెద్ద కందకం వద్దకు వచ్చి క్రిందికి చూసారు. దానిలో అక్కడక్కడా గడ్డి తప్ప ఏమీ లేదు.

కందకంలో ఒక మూల వున్న ఇనుప తలుపులు తెరవడంతో, అందులో నుండి సింహం గబగబా అడుగులు వేసుకుంటూ బయటికి వచ్చింది.

మనోహర్‌కు దాన్ని చూడగానే భయం వేసింది. మనసు ధైర్యం చేసుకుని, చేతికి కత్తి



అనుకున్నాడు.

అంతలో రాజగురువు, అతని చేతిలోని కత్తిని లాక్కుని, "యువరాజా! ప్రియ స్నేహితుని చూడడానికి వెళ్లేటప్పుడు కత్తితో వెళ్లకూడదు. అది పెంపుడు మృగం కదా! అది మిమ్మల్ని ఏమీ చేయదు, వెళ్ళిరండి!" అన్నాడు.

"ఆ...మరిచాను. అయినా నా స్నేహితుడిని కలవడానికి నాకు భయం ఎందుకు? నా రాజా నన్ను ఏమీ చెయ్యదు!" అన్న మనోహర్‌తో రాజగురువు, "ధైర్యంగా క్రిందికి దూకండి!" అన్నాడు.

మనోహర్ కోపంతో ఏమైనా సరే- అనుకుని పైనుండి కంచకంలోకి ధైర్యంతో ఒక్క దూకు దూకాడు

ఆ శబ్దానికి అటు తిరిగి వున్న సింహం ఇటు తిరిగి మనోహర్‌ని చూసింది.

జంతువులు తమ యజమానిని వాసనతోనే పసిగడతాయి. ముఖం ఒకటిగా వున్నంత మాత్రాన అది మోసపోదు. అందుకే మనోహర్ భయపడుతున్నాడు.

సింహం మెల్లగా అతని వద్దకు రాసాగింది, మనోహర్ నవ్వుతూ, "రాజా...రా...రా...రాజా... ఎలా వున్నావు? నేను గుర్తున్నానా?" అన్నాడు.

అది అతని వద్దకు వచ్చి నిలిచింది, ఏదోలా చూసింది. మనోహర్ దాని వీపు మీద నిమురుతూ, "రాజా, ఎంత చిక్కి పోయావు. నేను లేనని నీకు తిండి సరిగ్గా పెట్టడం లేదా?" అని పెద్దగా అనసాగాడు.

సింహం తలాడించింది. అతని చుట్టూ తిరిగింది. తరువాత మనోహర్, "రాజా! ఇక లోపలికి వెళ్ళు, నిన్ను తరువాత తీరికగా వచ్చి కలుస్తాను!" అనడంతో అది వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది.

మనోహర్ అక్కడి నుండి పైకి ఎగిరాడు. అందరూ చప్పట్లు కొట్టారు.

రాజగురువుకు ఆశ్చర్యంగా వుంది. ఆ వ్యక్తి యువరాజు కాడని తనకి బాగా తెలుసు. కానీ ఆ సింహం సులభంగా పసికట్టి, పీడివి చంప కుండా ఎలా వదిలింది? మనుషులు సులభంగా మోసపోవచ్చు. కానీ, జంతువులు బాగా పసి గడతాయి కదా? ఎలా పీడు తప్పించు కున్నాడు?" అని ఆలోచించసాగాడు.

"రాజగురువుగారికి నా మీద అనుమానం తీరిందా? ఇంకా ఏమైనా వుందా?" అనడిగాడు మనోహర్.

"అబ్బే, ఏం లేదు. నేను తరువాత వచ్చి కలుస్తాను" అంటూ రాజగురువు గబ గబా వెళ్ళిపోయాడు.

మరునాడు మనోహర్, మంత్రిగారిని కలిసు కొని, "మంత్రిగారూ! నన్ను ఆపద సమయంలో చెయ్యి వదిలేసారు. ఏదో ఆ సింహం నన్ను యువరాజనుకుని వదిలిందిగాని, లేకుంటే నా ప్రాణాలు నిన్నటితోనే పోయేవి" అన్నాడు.

అందుకు మంత్రి నవ్వుతూ, "మనోహర్! నేను వెలుపలికి వెళ్ళింది నీకు సహాయం చేయాలనే! అర్థం కాలేదా? నేను బయటికి



వెళ్ళడంతోటే, కందకంలో వున్న సింహం గదికి రహస్యంగా చేరి, అది తింటున్న మాంసంలో మత్తు మందుని కలిపిచ్చాను. మత్తు మందు గంటవరకు పని చేస్తుంది. అందువలన మత్తులో వున్న నిన్ను యజమానిగా గుర్తించి అలా తిరిగి లోపలికి వెళ్ళింది. లేకుంటే నిన్ను చీల్చి చండాడేది!" అన్నాడు.

"నన్ను క్షమించండి. మిమ్మల్ని తప్పుగా తలిచినందుకు. రాజగురువు అక్రమాలు రోజు రోజుకూ పెచ్చు పెరిగి పోతున్నాయి. ముందు మీరు ఆయన సంగతి చూడండి!" అన్నాడు మనోహర్.

"ఆ సంగతి నేను ఆలోచిస్తున్నా, నువ్వు వెళ్ళు, తరువాత నీతో అంతా వివరంగా చెబుతాను!" అన్నాడు.


'సరే'నని మనోహర్ బయలుదేరుతుండగా మంత్రి ఆపి, "మనోహరా! నీతో ముఖ్యమైన సంగతి చెప్పాలనుకున్నాను అంతలో నీ గొడవలో మరిచాను" అన్నాడు.


"ఏమిటో చెప్పండి. వినడానికి సిద్ధంగా వున్నాము" అన్నాడు మనోహర్.

తరువాత మనోహర్‌ని కూర్చోమని మంత్రి "మనోహర్! ఈరోజు పౌర్ణమి కదా! ఆ వచ్చే నెల పౌర్ణమినాడు మహారాణి పుట్టిన రోజు. ఆ రోజు యువరాజు సువర్ణపురం నుండి పుష్పాన్ని తెచ్చి ఇస్తాడు. ఆ పువ్వు సంవత్సరం వరకు వాడిపోకుండా వుంటుంది. ఇప్పుడు నువ్వు యువరాజుగా వుండడం వలన, ఆ సువర్ణపుష్పం తీసుకురావాలి. దాంతో రాజగురువుకు నీ మీద అనుమానం వుండదు" అన్నాడు.

"అలాగా, అయితే ఆ సువర్ణపురం ఎక్కడుంటుందో చెప్పండి. నేను వెళ్ళి, ఎలాగైనా సువర్ణపుష్పం తీసుకు వస్తాను!" మంత్రితో అన్నాడు మనోహర్.

(ఇంకా వుంది)





దుష్టుల నోట్లో దుమ్ము

సుధీరమహారాజుకు వివాహమై పది సంవత్సరాలైనా సంతానం కలుగలేదు. అందువల్ల సేనాధిపతి కుమారుడు భానువర్మను దత్తత తీసుకోవాలనుకొన్నాడు. అంతలో రాణి గర్భం దాల్చి, పండంటి మగపిల్లవాడ్ని కనింది. ఆ పిల్లవాడికి వసంతుడని పేరు పెట్టి పెంచసాగారు.

సేనాధిపతికి తన కుమారుడు యువరాజుగా వుండడానికి, వసంతునివల్ల వీలుకలగలేదని చిన్నవయసు నుండి తన కుమారుని మనసులో వసంతునిపై ద్వేషం కలిగేలా చేయసాగాడు.

వసంతుడు, భానువర్మ పెరిగి పెద్దవాళ్ళయ్యారు. వయసు పెరిగినా, భానువర్మకు వసంతునిపై ద్వేషం మాత్రం తగ్గలేదు. ఇద్దరూ వేటాడడానికి అడవికి వెళ్ళారు.

అడవిలో వారికి ఎదురుగా ఒక కోయ యువతి ఎదురై, వసంతుని చూసి, "నన్ను వివాహం చేసుకుంటావా?" అన్నది చిరునవ్వుతో. యువరాజు కోపంతో, "నీలాంటి కోయ జాతివాళ్లను నేను వివాహం చేసుకోను. కారణం నేను రాజ వంశస్థుడ్ని గనుక!" అంటూ వెళ్ళిపోయాడు.

ఆ యువతి కోపంతో, "మూర్ఖుడా! నా శక్తి గురించి నీకు తెలియదు! [illegible]టున్నావు నీ అంతు తేలుస్తా[illegible]ంది. అంతా వింటున్న భానువర్మ[illegible] దుష్ట ఆలోచన రగిలింది. యువరాజు [illegible] జింకను చూసి, "భాను[illegible] అందంగా వుందో చూశావా? దా[illegible] ఎవరు గురిగా కొట్ట[illegible] చూద్దామా? నువ్వు అటు వైపునుంచి [illegible]ంపనులు, నేను ఇటువైపు నుంచి బాణం [illegible]!" అన్నాడు.

భానువర్మ [illegible] అటువైపుగా వెళ్ళి, బాణం [illegible] పై గురిచేసి వదిలాడు.

ఎ. కిరణ్‌కుమార్, హైదరాబాదు



సరిగ్గా ఆ సమయానికి వసంతుని విల్లు జారడంచేత, అతను క్రిందికి వంగడంతో, బాణం గురితప్పి చెట్టుకు గుచ్చుకుంది. అది గమనించిన వసంతుడు, "ద్రోహీ! నన్ను చంపడానికి ప్రయత్నిస్తావా? నిన్ను ముక్కలు చేస్తాను" అంటూ బాణం ఎక్కు పెట్టాడు. అది చూసిన భానువర్మ భయంతో పారిపోయాడు. పరిగెత్తుతున్న భానువర్మకు కోయయువతి కనబడి, "ఎందుకయ్యా అలా పరుగెడుతున్నావు?" అనడిగింది. అతను జరిగింది వివరంగా చెప్పాడు.

అందుకా యువతి, "వాడు నన్ను అవమాన పరిచాడు, అందుకే వాని అంతం చూస్తానని శపథం చేశాను. నువ్వు అతణ్ని చంపాలని వచ్చినట్టు తెలుస్తుంది. నువ్వు నాతో మా నాన్న దగ్గరికి వచ్చావంటే, వాడిని చంపేవిధానం తెల్పుతాడు. మన ఇద్దరి పగ చల్లారిపోతుంది!" అంది. భానువర్మ దానికి సమ్మతించి, ఆమె వెనుక బయలుదేరి వెళ్ళాడు. ఆ యువతి, భానువర్మని గుడిసెలోకి తీసుకుపోయింది. ఆ పాకలో మూలలో వున్న పొడుగాటి పెట్టెతెరిచి, అందులోని అస్థిపంజరాన్ని నేలమీద పడుకోబెట్టింది.

మరుక్షణం ఆ అస్థిపంజరం ఒక వృద్ధుని రూపం దాల్చింది. "పాపా! ఎందుకు నన్ను అనవసరంగా లేపావు?" అనడిగాడు.

"నాన్నా! నన్ను ఒక వ్యక్తి అవమానంపాలు చేశాడు, వాడే ఇతనికీ ద్రోహం చేశాడు. ఇద్దరం వాణ్ని చంపాలని శపథం చేశాం. కనుక ఇందుకేదైనా ఉపాయం చెప్పండి!" అన్నదా యువతి.

అందుకా వృద్ధుడు 'నేను మిమ్మల్ని వృద్ధ దంపతులుగా మారుస్తాను. మీరు ఆ యువకుని వద్దకు వెళ్ళి దీవిస్తామని చెప్పండి. అతను మీ కాళ్ళు పట్టుకొన్న మరుక్షణం అస్థిపంజరంగా మారిపోతాడు. ఇక మీకు మామూలు రూపం రావాలంటే, రాజుగారి పూజామందిరంలో ఒక రోజు పూర్తిగా పూజలో వుంచిన చెంబుడు నీళ్ళు తాగాలి. ఈ ముఖ్యమైన సంగతి మరవకండి! ఎటువంటి పరిస్థితులలోనూ మీరిద్దరూ ఒకరినొకరు తాకరాదు. అలా జరిగితే, మీరు అస్థిపంజరాలుగా మారిపోతారు. మీరు అలా మారితే అతనికి నిజరూపం వచ్చేస్తుంది. ఈ విషయంలో

రించి, వారి తలలపై చేతులుంచాడు. వెంటనే వాళ్ళు వృద్ధ మునిదంపతులుగా మారిపోయారు.

మధ్యాహ్నం వాళ్ళు రాజనగరులో రాజును కలుసుకొన్నారు. భానువర్మ రాజుతో, "మేము గొప్ప తపస్సంపన్నులం. యువరాజుని ఆశీర్వదించి వెళదామని వచ్చాము" అన్నాడు.

రాజు సంతోషించి, వసంతుని పిలిచి, వారి దగ్గర ఆశీర్వాదం తీసుకోమన్నాడు. అతను భానువర్మ పాదాలు తాకబోయాడు.

అంతలో భానువర్మ, "ఆగు యువరాజా! నువ్వు దుర్మార్గుడివా లేక సన్మార్గుడివా? నువ్వు దుర్మార్గుడివైతే, నా కాళ్ళు పట్టుకొన్న మరుక్షణం అస్థిపంజరంగా మారిపోతావు!" అన్నాడు

యువరాజు నవ్వి, "మునివర్యా! నేనింతవరకు చెడుకార్యమేదీ చేసివుండలేదు. నేను మంచివాడనన్న నమ్మకం నాకు త్రికరణశుద్ధిగా వుంది!" అంటూ భానువర్మ కాలు తాకాడు.


అది చూసి సభికులందరు ఆశ్చర్య... లయ్యారు.

భానువర్మ అందరినీ శాంతపర్చి, భయపడకండి మహారాజా! యువరాజు నాతో అబద్ధం చెప్పాడు. అందుకే ఇలా మారిపోయాడు. అయినా నేను ప్రక్కన వున్నంతవరకు ఏమి భయంలేదు. మీ పూజామందిరంలో నేను ఇస్తున్న చెంబులో నీరుపోసి, ఒకరోజు పూర్తిగా వుంచండి! తరువాత దాన్ని తీసుకురండి. దానితో యువరాజుకి మామూలు రూపం వస్తుంది!" అన్నాడు.

మహారాజు అందుకు సమ్మతించి, "ముని దంపతులారా! అంతవరకు నా అతిథి గృహంలో విశ్రాంతి తీసుకోండి!" అని వారిని పంపాడు.

అస్థిపంజరం రూపంలో వున్న యువరాజుని చూసి రాజు, రాణీ దుఃఖించసాగారు.

మరునాడు మునిదంపతులు రాజుగారి వద్దకు



వచ్చారు. పూజామందిరం నుండి తెచ్చిన పవిత్ర జలాన్ని రాజు వారికి ఇచ్చాడు.

భానువర్మ, ముందుగా రాజుగారి వద్దనుంచి ఆ చెంబు తీసుకొని, "రాజా! నేను కొన్ని పూజలు చేయాలి తరువాత ఈ చెంబును యువరాజుపై చల్లుదాం. అతనికి మామూలు రూపం వచ్చేస్తుంది!" అంటూ వెళ్ళిపోయాడు.

మునిదంపతుల రూపంలో వున్న భానువర్మ, కోయయువతి ఆ చెంబు పవిత్రజలం, ఎవరు ముందు తాగాలి అని వాదులాడుకోసాగారు. వారికి ఒకరిపై ఒకరికి నమ్మకం కలుగలేదు. అందుచేత "ముందు నేను తాగుతాను" అని ఒకరంటే, "నేను తాగుతాను" అని ఇద్దరూ వాదులాడుకోసాగారు.

అంతలో అటుగా వచ్చిన పరిచారిక, వారు ఏం మాట్లాడుతున్నారో వినసాగింది.

అంతా వివరంగా వినిన పరిచారిక రాజుగారి వద్దకు పరుగెత్తుకెళ్ళి- తాను విన్న విషయం వివరంగా చెప్పింది. అంతా విన్న రాజుగారు ఆగ్రహంతో, "వారి సంగతేమిటో చూస్తాను" అంటూ అస్థిపంజరం రూపంలో వున్న వసంతుడ్ని వెంట మోయించు కొని వెళ్ళాడు.

సరిగ్గా ఆ సమయంలో ముని రూపంలో వున్న భానువర్మ పవిత్రజలాన్ని తాగబోతున్న కోయ యువతితో, "ఆగు, నేను ముందు తాగాలి!" అంటూ చేయిపట్టుకొన్నాడు.

మరుక్షణం వాళ్ళిద్దరూ అస్థిపంజరాలుగా మారిపోయారు. రాజుగారి పక్కనున్న అస్థిపంజరం వసంతుడుగా మారిపోయాడు.

వసంతునికి జరిగింది తెలియక, "నాన్నగారూ! ఏం జరిగింది? ఈ అస్థిపంజరాలు ఎలా వచ్చాయిక్కడికి?" అని అడిగాడు

రాజు సంతోషంతో, "దుష్టుల నోట్లో దుమ్ము పడింది. వారు అస్థిపంజరాలుగా మారిపోయారు. ఇక నీవు సంతోషంగా వుండవచ్చు!" అన్నాడు. అది విని అందరూ సంతోషించారు.



చలువకు పెసలు


పెసలు పూర్తిగా భారతీయుల సొత్తు. పప్పు ధాన్యం గింజ. భారత ఆసియా ఖండంలో తొలుత అడవి పెసలను వాడేవారు. గ్రీకులు గ్రీన్‌పోయి అని వీటిని పిలుస్తారు. ఫిలిప్పైన్స్, చైనీలులో కూడా పెసరపప్పుని ఎక్కువగా వాడతారు. బయోలాజికలు విలువలు మొలకెత్తిన పెసలులో అధికం. జీర్ణశక్తి బలంగా ఉన్న వారే పెసలు వాడాలి. తెలంగాణ, రాయలసీమల్లో ఇది తొలకరి పంట. కృష్ణా, గోదావరి జిల్లాల్లో 3వ పంట. ఒక హెక్టారు భూమిలో సాగు చేస్తే అర టన్ను దిగుబడి వస్తుంది. పెసరట్టు అల్లంతోనే తినుకోవాలి. దేవాలయాల్లో నానబెట్టిన పెసరపప్పుని వడపప్పుగా నైవేద్యం పెట్టి పడతారు. [illegible] సాత్విక గుణాన్ని పెంపొందిస్తుంది. విరోచనాలు అరికడుతుంది. ఖనిజాలు, విటమిన్లు ఎక్కువ. తైవాన్ వాసులకు పెసరపిండిపై మక్కువ ఎక్కువ.

సజ్జలు

సజ్జలు కేవలం ఆహారంగానే కాక "సజ్జ"న సాంగత్యమాదుర్జన సాంగత్యమూ అనే నానుడిలో మానవ విలువల్ని ప్రతిబింబించే రీతిలో "సజ్జ" పాత్ర ప్రముఖం. బియ్యం, గోధుములకి ప్రత్యామ్నాయం సజ్జలు. ఆకుపచ్చ విప్లవంలో సజ్జల పంట తగ్గింది. వరి వినియోగం పెరిగింది. ఆసియా నుండి [illegible] చెందిన సజ్జలు క్రీ.శ. 2 వేల శతాబ్దంలో మన దేశానికి వచ్చాయి.

ఆఫ్రికనులు ప్రధాన ఆహారం. [illegible] సజ్జలు [illegible] ఆరోగ్యం [illegible] వైద్యులు అంటున్నారు. తక్కువ [illegible] నేలల [illegible]. [illegible] చూస్తే 26 వేల హెక్టార్లలో సజ్జ[illegible] [illegible] అర్థం. ఆఫ్రికా వారు మహాంగా అని [illegible] నాడు పెర్ల్‌ట్ అని పిలుస్తారు. ఆంగ్లేయులు బాడీ బిల్డింగ్ [illegible] ఇందులో ఎంజైములు పోషక విలువల్ని అరిగేలా చేస్తాయి. వృద్ధులకి తేలికగా [illegible].

- డి.యస్.ఎన్. విహారి, రాజమండ్రి



సూక్తి చేసిన మేలు

గంగులు గజదొంగ. దోపిడీలు చేయడం అతడి వృత్తి. అతడికి మల్లయ్య అనే కొడుకున్నాడు. గంగులు చనిపోయే ముందు కొడుకును పిలిచి, "నాయనా! దొంగతనం మనకు వంశ పారంపర్యంగా వస్తున్న వృత్తి. దాంతోనే నువ్వు సుఖంగా జీవించగలవు. ఎన్నడూ సన్యాసుల మాటల్ని వినకు. వారు చెప్పే నీతులు నీ కడుపు నింపవు!" అంటూ హితోపదేశం చేసి కన్ను మూశాడు.

మల్లయ్య తండ్రి చెప్పినట్టే [illegible]తనాలు చేస్తూ, పట్టుబ[illegible]కుండా [illegible].

ఒకరోజు మల్లయ్య పొరు[illegible]తున్న ఎడ్లబండిమీద దాడిచేసి అందులో [illegible]స్తువుల్ని చితకబాది, వారివద్దనున్న బంగారు నగల్ని చేజిక్కించుకుని ముందుకు [illegible]. ఇది గమనించిన మరో గజదొంగ వీరయ్య, అతడి వద్ద నుండి ఎలాగైనా నగల మూటను కాజేయాలనుకుని మల్లయ్యను అనుసరించాడు.

మల్లయ్య కొంత దూరం వెళ్ళేసరికి ఒకచోట కొందరు సన్యాసులు కూర్చుని ఉండడం అతడి కంటపడింది. వారంతా తమ గురువు చెబుతున్న సూక్తుల్ని శ్రద్ధగా వింటున్నారు.

"సాధువులారా! మానవ జీవితం క్షణభంగురం. చనిపోయేటప్పుడు మనతో, సంపాదించుకున్న సిరిసంపదలేవీ రావు, భార్యాబిడ్డలు అంతకన్నా రారు. కడదాకా మనతో వచ్చేవి- మనం చేసుకున్న పాపపుణ్యాలే! జానెడు పొట్టకోసం కొందరు అవివేకంతో దొంగతనాలు, హత్యలు చేస్తున్నారు. కడుపు నింపుకోడానికి [illegible] కంచెడు మెతుకులు చాలవా? 'మానవ సేవే మాధవసేవ' అన్నారు అందుకే ప్రతి వ్యక్తి తోటి [illegible] ప్రేమ, దయ కలిగివుండాలి. వారి

కె. వెంకటేశ్వరావు, తిరుపతి

కష్టాలలో భాగం పంచుకోవాలి!" అంటూ హితోపదేశం చేయసాగారు స్వామీజీ.


పనిలో పనిగా వారి వద్దనున్న వస్తువుల్ని కూడా చేజిక్కించుకోవాలని తలచి అక్కడకు వెళ్ళిన మల్లయ్యకి స్వామీజీ పలుకులు చెవుల్లో పడ్డాయి. దాంతో వచ్చినపని మరిచిపోయి నిశ్చేష్టుడై నిలబడి పోయాడు.

ఇకమీదట మంచిగా బ్రతకాలనుకున్నాడు. తనని మంచిగా మార్చిన స్వామీజీని మనసులో పొగుడుతున్నాడు. తాను దొంగిలించినవి, తిరిగి వాటి సొంతదారులకు అందజేయాలనుకుని, ఆ మూటను తీసుకుని వచ్చిన దారిన తిరిగి రాసాగాడు. కానీ, అతనికి ఆ ఎడ్లబండి కనబడలేదు. అయినా మల్లయ్య ముందుకు వెళ్ళసాగాడు.

అతడ్ని అనుసరిస్తున్న వీరయ్య అదే మంచి అదనుగా భావించి, అతడిపైకి సింహంలా ఉరికి నగలమూటను లాక్కున్నాడు. మల్లయ్య పెనుగులాడటంగాని, అతనితో పోట్లాడటంగాని చేయలేదు.

దాంతో వీరయ్య పని మరింత సులభమైంది. దొరికిన నగల మూటతో పారిపోతూండగా కొందరు రాజభటులు అతడ్ని అడ్డగించారు. అప్పటికే పోయిన నగల గురించి ఫిర్యాదు అందడంతో మహారాజు దొంగను వెతికి పట్టుకోమని భటులను పంపించాడు. వారు వీరయ్య చేతిలోని నగల మూటను లాక్కుని, అతడిని మహారాజువద్ద హాజరుపరిచారు. మహారాజు వీరయ్యకు ఏడు సంవత్సరాలు కఠిన కారాగారశిక్ష విధించాడు.

రాజభటులకు దొరికిపోవలసిన మల్లయ్య స్వామీజీ సూక్తులతో బ్రతికి బయటపడ్డాడు. జరిగిందేమిటో తెలుసుకున్న మల్లయ్య ఆ నాటి నుండి మరెప్పుడూ దొంగతనాల జోలికి పోలేదు. కష్టపడి పనిచేసుకుంటూ, మానవసేవలో తన జీవితాన్ని అంకితం చేశాడు. సూక్తులెప్పుడూ మనిషికి మేలేతప్ప, కీడుచేయవని తెలుసుకున్నాడు మల్లయ్య.



పాఠం

- ఎ. విజయరమణి, విశాఖపట్నం

ఆ ఊరు మండ పై ఊరు వెళ్లాలంటె బస్సు తప్ప మరొక మార్గం లేదు. పైగా ఆ ఊరికి వచ్చే బస్సులు చాలా తక్కువ కావటంతో బస్సును మిస్ కాకూడదని తొందరగా బస్సు దగ్గరికి చేరుకున్నాడు జోగినాథం. జనం ఎక్కువగా ఎక్కటం వలన అక్కడనుండి బయలుదేరే బస్సు కిక్కిరిసిన జనంతో ప్రయాణిస్తుంటుంది.

ఆ రద్దీలో జేబుదొంగల బెడద జోరుగా సాగుతుంటుంది.


ఒక పర్యాయం జోగినాధం జేబులో నుండి రెండువందలు హారీ అన్నాయి. ఈ విషయం తన స్నేహితుడు రామబ్రహ్మంకి చెపితే విని కొన్ని కొన్ని జరగడం మంచికే అంటుంటారు. ఇది నీకు పాఠం వంటిది అన్నాడు.

ఆర్నెల్లు తర్వాత పొలంలో వాటర్ మిషన్ చెడిపోయింది. రెండు వేలుతో పట్నం నుండి తీసుకుని రావాలని బయలుదేరాడు.

ఈ పర్యాయం ముందు జాగ్రత్తతో డబ్బుని చీటికి మాటికీ చూసుకొంటూ సురక్షితంగా బస్సు దిగాడు. ఆ దిగిన వారిలో కొందరు నాది ఇంత డబ్బు పోయిందంటే, నాది ఇంత పోయింది అని గగ్గోలు పెట్టారు.

జోగినాధంకి స్నేహితుడి మాటలు గుర్తుకువచ్చి, ఆనాడు పాఠం నాకు ఈనాడు డబ్బు కాపాడింది అనుకున్నాడు.





శ్రీ గురువాయూరప్ప వైభవం

17

"గురువాయురప్పా! దేవతలకు దైవమైన నిన్ను పూజించడానికి తిరస్కరించినందుకు నాకు బాగా బుద్ధి చెప్పావు. నన్ను మన్నించు!" అని ఆదిశంకరుడు కన్నీటితో ప్రార్థించాడు.

ఇప్పుడు గురువాయూర్‌లో శ్రీ గురువాయూరప్పను ఆలయంనుండి బయటికి తీసుకువచ్చేటప్పుడు ఆదిశంకరుడు పడిన స్థలంలో మంగళ వాద్యాలు వాయించకుండా మౌనంగా అందరూ వెళతారు. ఆదిశంకరుడు తన తప్పు తెలుసుకుని భగవంతుని ప్రార్థించినందువల్ల అతణ్ణి శ్రీ గురువాయూరప్ప మన్నించి సరదుకు గుర్తుగా అందరూ ఆ స్థలంలో మౌనంగా వెళతారు.

క్రిందపడిన ఆదిశంకరుడు కన్నీటితో ప్రార్థించిన వెంటనే గురువాయూరప్ప అయనకి ప్రసన్నుడై "శంకరా! కలియుగంలో మానవులకు భక్తియే, ముక్తికి సాధనంగా ఉపయోగపడుతుంది. నువ్వు ఇక్కడ 41 రోజులు వుండి, పూజక్రమాలు చెప్పి, రోజూ సరిగ్గా పూజలు జరిగేటట్టు చూడు!" అని అంతర్ధాన మయ్యాడు.

ఆదిశంకరుడు భగవంతుని ఆజ్ఞ ప్రకారం గురువాయూర్ ఆలయంలో రోజూ సరిగ్గా జరగవలసిన పూజలన్నిటినీ జరిపించసాగాడు. జరగవలసిన కొన్ని ఉత్సవాలను సూచించాడు. ఆరోజునుండి ఈ రోజువరకూ గురువాయూర్‌లో ఆదిశంకరుడు ఆదేశించిన పూజలు, ఉత్సవాలు సక్రమంగా జరుగుతున్నాయి.

తులాభారం


'తులాభారం' తూగటం అంటే - తన బరువుకు కానుకలు సమర్పించాలని అర్థం.



రోగిష్టులు, జీవితంలో కష్టం కలిగిన వారు దానిని సరిచేసుకోడానికి భగవంతుని ప్రార్థిస్తారు. తరువాత రోగం తగ్గాక, తమ కష్టాలు తొలగిపోక, తాము ముందుగా చేసుకున్న ప్రార్థన ప్రకారం తమ బరువుకి తగ్గ అరటిపళ్ళో, బెల్లమో, కొబ్బరికాయలో, లేక ఏవైనా వస్తువులు కానుకగా భగవంతునికి సమర్పించుకుంటారు. అది ఎలాగంటే - కానుక సమర్పిస్తానన్న భక్తులు తమ కానుకలతో ముందు ఆలయం చేరుకుంటారు. ఆలయం మధ్యన ఓ పెద్దత్రాసు వుంది. ఓ వైపు సిబ్బిలో ఆ భక్తుడు కూర్చుంటాడు, మరోవైపు అతని ప్రార్థనా పదార్థాలను వుంచుతారు. అతని బరువుకు సమానంగా వుంచి తూస్తారు. ఏ మాత్రం తగ్గించకూడదు. దీనినే 'తులాభారం' అని అంటారు.

ఈ తులాభారం జరుగుతున్న సమయంలో కొన్ని విచిత్రాలు జరుగుతుంటాయి. ఓ భక్తుడు తన బరువుకు సమానంగా అరటిపళ్ళు కానుకగా ఇస్తానని ప్రార్థించాడు. ఆయన కోరిక తీరినవెంటనే, భగవంతుని ప్రార్థన చెల్లించాలని గురువాయూర్ ఆలయానికి వచ్చాడు. బరువు తూచడానికి ముందు ఆ భక్తుడు విలువైన పట్టుపంచెను కట్టుకునివున్నాడు. త్రాసులో ఆయన కూర్చోడానికి ముందు, అతని తల్లి వచ్చి, "నాయనా! విలువైన పట్టువస్త్రాలతో కూర్చుంటే, నీ పట్టు గుడ్డలు మురికి అవుతాయి. అందువల్ల సాధారణ నూలు పంచెతో కూర్చో!" అంది. తల్లి మాట ప్రకారం అతడు పట్టుపంచె విప్పి, నూలు పంచెతో త్రాసులో కూర్చున్నాడు. ఇంకొక దానిలో అరటిపళ్ళు వుంచారు. గెలలు గెలలుగా అరటిపళ్ళు వుంచుతున్నా, త్రాసు ముల్లు కొంచెమైనా కదలలేదు. అదిచూసి ఆ భక్తుడు, మిగతావారు ఆశ్చర్యపోయారు.

అపుడు అటువైపుగా వచ్చిన ఆలయ పూజారి ఆ భక్తుని, వద్దకు వెళ్ళి, "ఏమి జరిగింది? అందరూ అలా వున్నారేమిటి?"



అని ప్రశ్నించాడు. భక్తుడు జరిగింది వివరంగా చెప్పాడు. అది విన్న పూజారి, "పిచ్చివాడా! నీకు ఆ భగవంతునికన్నా పట్టువస్త్రాలు ఎక్కువైనాయా? గుడ్డ మురికయితే ఇంటికెళ్ళి ఉతికితే బాగుపడదా? నీవు భక్తికి ప్రాధాన్యమిచ్చి, వెంటనేవెళ్ళి, ఆ పట్టు పంచె కట్టుకుని, ఇందులో కూర్చో, నీ బరువుకు సమానంగా అరటిపళ్ళు తూగగలవు!" అన్నాడు.

వెంటనే ఆ భక్తుడు పట్టుపంచెను కట్టుకుని కూర్చున్నాడు. అదేమి మాయోగాని, అంతవరకు కొంచెమైనా క్రిందికి దిగని అరటిపళ్ళ సిబ్బి అతని బరువుకు సమానంగా తూగింది.

1969వ సంవత్సరం అక్టోబర్ నెల 24వ తేదిన ఉత్తరాదికి చెందిన 'సోఫియా' అనే ఇస్లామియా యువతి తన బరువుకు సమానంగా అరటిపళ్ళు ఇస్తానని మొక్కుకుని, ఆ కానుకతో ఆలయానికి వచ్చింది. సోఫియా ఆమె తల్లిదండ్రులకు పదకొండవ సంతానం. ఆమెకు ముందు జన్మించిన పిల్లలందరూ చనిపోయారు. పుట్టిన పిల్లలందరూ చనిపోతుండగా, పదకొండవ గర్భం దాల్చిన వెంటనే, ఆమెతల్లి భయపడి ఏడ్వసాగింది. ఇంతవరకు పుట్టిన సంతానమంతా చనిపోయారు. ఈ పదకొండవ గర్భస్థ శిశువు తనకు దక్కుతుందా? అని వాపోయింది ఆ ఏడుపులు విన్న పక్కింటి వాళ్ళు వారివద్దకు వచ్చి జరిగింది తెలుసుకుని, "గురువాయూరప్పకు పదకొండవ గర్భంలో పుట్టే శిశువు బరువుకు సమానంగా తులాభారం తీయించి ఇస్తానని ప్రార్థించండి, తప్పకుండా మీకు ఆ శిశువు దక్కుతుంది!" అన్నారు. వెంటనే ఆ తల్లిదండ్రులు మనస్ఫూర్తిగా గురువాయూరప్పను ప్రార్థించారు.

వారి ప్రార్థన వృథాపోలేదు. వారి పదకొండవ సంతానం నిల్చింది. ఆ అమ్మాయికి సోఫియా అని పేరుపెట్టారు. తమ ప్రార్థన ప్రకారం, వారు వేరే మతస్థులుగా వున్నా,

సోఫియా బరువుకు తగ్గ అరటిపళ్ళు తూచి, గురువాయూరప్పకు సమర్పించారు

1971వ సంవత్సరం మార్చి నెలలో మరొక తులాభారం జరిగింది. ఆ తులాభారం జరిగించేది 'చిటువేంగడం' అనే ఊరుకు చెందిన 'వెళ్ళార వేవాళి' అనే క్రైస్తవుడు అతడి కుమారుడు 'కొనస్పన్' యువకుడు కట్టెలు కొట్టుకుని అమ్ముకునే వృత్తి గలవాడు.

ఓరోజు అతను కట్టెలు కొడుతుండగా, కళ్ళు చీకట్లు క్రమ్మి, అతనికి ఏమీ కనబడలేదు. చుట్టూరా వున్న వస్తువులు లీలగా కనబడసాగాయి. దారిలో అతను గుడ్డివాడినవుతానేమోనని భయపడ్డాడు. వెంటనే అక్కడినుండి వైద్యశాలకు పరుగెత్తాడు. వైద్యులు అతని కళ్ళను తీవ్రంగా పరిశోధించారు. 'నీకు ఏ రోగం లేదు, నీకు కళ్ళు బాగా కనబడతాయి, పో!' అని చెప్పి పంపేశారు. తన కష్టం ఆ భగవంతుడు తప్ప ఎవరూ తీర్చలేరని నిరాశతో అతను అక్కడ నుండి బయలుదేరి వచ్చేశాడు.

'కొనస్పన్' శ్రీ గురువాయూరప్ప మహిమలు చాలా విని వున్నాడు. అందువల్ల తన బాధను ఆయనకు చెప్పుకోవాలని, "శ్రీ గురువాయూరప్పా! నా కనుచూపును తిరిగి దయచేసి, మునుపటిలా చక్కని చూపు ప్రసాదించు. నేను నా బరువుకు తగిన కొబ్బరి కాయలను తులాభారంగా సమర్పిస్తాను!" అని ప్రార్థన చేసుకున్నాడు.

ఇలా కొన్ని రోజులు జరిగిపోయినయ్. కొనస్పన్ మాత్రం అడవికి వెళ్లి, కట్టెలు కొట్టుకుని జీవించసాగాడు. వున్నట్టుండి కనుచూపు వచ్చి, ఎప్పటిలా అన్ని వస్తువులూ సక్రమంగా అతనికి కనబడసాగాయి. అది గురువాయూరప్ప మహిమ వల్లనే జరిగిందని అతను గ్రహించాడు. అతను బీదవాడయినా,



మాట తప్పకుండా, తన ప్రార్థన కోసం తన బరువుకు సమానంగా కొబ్బరికాయలను శ్రీ గురువాయూరప్పకు సమర్పించాడు.

'వేళాంగన్ని మాత' క్రైస్తవుల దేవతగా వున్నా, ఆమె తమ కోరికలు తీర్చినందుకు, ఎందరో హిందువులు ఆ దేవతకు తమ కానుకలు సమర్పిస్తున్నారు.

అలాగే 'నాగూర్ ఆండవర్' ముస్లింల దైవం.

ఎందరో ఇతర మతస్థుల, రోగాలు, కష్టాలు నివారణమైనాయి. ఇప్పటికీ ఇతర మతస్థులు భక్తితో ఆయన్ని పూజిస్తున్నారు.

కుచేలుని రోజు

ధనుర్ మాసంలో వచ్చే మొదటి బుధవారం కుచేలుని రోజుగా గురువాయూర్‌లో కొనియాడుతారు.

కుచేలుడు పరమ దరిద్ర బ్రాహ్మణుడు ఆయనకు 27 మంది సంతానం. ఆయన్ని దరిద్రం పీడించసాగింది.


రోజూ అతని భార్య వామాక్షి, 'మీ ప్రియ స్నేహితుడు, కృష్ణుడు గదా! వెళ్లి ఆయన నొకసారి చూసివస్తే మన ఈ దరిద్రబాధ తొలగి, మనకి మంచికాలం ప్రాప్తించవచ్చు!' అని వేధించసాగింది.

కుచేలుడు ఏమీ చేయలేక తన చినిగి పోయిన అంగవస్త్రంలో కొంచెం అటుకులు మూట కట్టుకుని ద్వారకకు బయలుదేరాడు. శ్రీకృష్ణుడు అల్లంత దూరంలో అతణ్ని చూసి, ఎదురుగా వచ్చి, ఆప్యాయతతో అక్కునచేర్చుకున్నాడు.

ఆ తర్వాత తన సింహాసనం మీద కూర్చోబెట్టి, "మిత్రమా! క్షేమమా? మీ భార్యా బిడ్డలు క్షేమంగా వున్నారా? నాకు మీరు బహుమతిగా ఏమి తెచ్చారు? ఇలా ఇస్తారా?" అని అడిగాడు శ్రీకృష్ణుడు.

(ఇంకావుంది)





చిన్నచూపు

ఆర్యాపురం గ్రామంలో పార్వతమ్మ అనే ధనవంతురాలు వుండేది. ఆమెది పిసినిగొట్టు స్వభావం. ఆమె స్వభావానికి తట్టుకోలేక ఆమె భర్త సన్యాసుల్లో కలిసిపోయాడు. ఆవిడకు బంధువులన్నా, పేదవాళ్ళన్నా చాలా చిన్న చూపు. వాళ్ళు తన సంపదను ఆశించే తన దగ్గరికి వస్తారని ఆమె అభిప్రాయం ఆమెకు తోడుగా ఒక అవ్వను సాయం ఉంచుకొనేది. ఆమెకు కూడా ఏమీ యివ్వక డబ్బు గురించి తరచుగా చెప్పుకొచ్చేది. లేనివారికి అప్పులిచ్చి వడ్డీలకు వడ్డీలు వసూలు చేసేది. పార్వతమ్మకు ఒక ఆవు, దూడ వుండేవి. ఆవు పాలను, పెరుగును, పేడను అమ్మి సొమ్ము కూడబెట్టేది. ఆవును మాత్రం ఇతరుల స్థలాలలోకి వదిలేది మేత కోసం. ఆమె నోటికి జడిసి ఏమీ అనేవారు కారు ఊళ్ళో జనం.

ఒకరోజు రాత్రి 11 గంటల ప్రాంతంలో "పార్వతమ్మగారూ!" అంటూ ఎవరో తలుపు తట్టడం విని, అటు తిరిగి పడుకుంది. అవ్వ లేచి, "అమ్మగారూ! ఎవరో పిలుస్తున్నారు" అని చెప్పింది. తలుపు తీయడానికి వెడుతున్న అవ్వను వారించి, "ఆ పిలిచేది ప్రక్కంటి లక్ష్మమ్మో సుభద్రమ్మో లే. వాళ్ళింటికి ఎవరో బంధువులు వచ్చి వుంటారు. ఏ పాలకో, పెరుగుకో లేక చేబదులుకో వచ్చి వుంటారు!" అని పార్వతమ్మ అనడంతో చేసేది లేక ఇద్దరూ నిద్రపోయారు. కొద్దిసేపటివరకు పిలుపులూ, తలుపు కొట్టడం వినిపించి ఆతర్వాత ఆగిపోయాయి.

మరునాటి ఉదయం అవ్వ లేచి పాచి పనులు చేయడానికి వెళ్ళి అవ్వ తెల్లబోయింది. "అమ్మగారు కొంప మునిగింది" అని అనడంతో, త్రుళ్ళిపడిన పార్వతమ్మ అవ్వపై చిరాకుపడి, తిడుతూ వంటగదిలోకి వెళ్ళిన ఆమెకు నోట మాట రాలేదు. వంట గదిలో వుండాల్సిన పాత్రలు లేవు. పాలు, పెరుగు, పేడ అమ్మిన సొమ్ము పాత్రలలో దాచేది. ఇరుగు పొరుగు వద్ద తాకట్టు పెట్టుకున్న సామాన్లు, వస్తువులు కనిపించలేదు. "ఏ దొంగ వెధవో నా ఇంట్లో సామాన్లు, డబ్బు దోచుకు పోయాడు. వాడి తల పగలా, వాడి చేతులు పడిపోనూ, వాడికి మాయరోగం రానూ, వాడి నోరు పడిపోనూ, వాడు నాశనమయి పోనూ" అంటూ పార్వతమ్మ శాపనార్థాలు పెడుతూ బిగ్గరగా ఏడవసాగింది. ఏడుపు విన్న ఇరుగు పొరుగు జనం పోగయ్యారు.

పొరుగింటి లక్ష్మమ్మా, సుభద్రమ్మా ముందుకు వచ్చి పార్వతమ్మతో "రాత్రి మీ ఇంటి పెరట్లోకి దొంగ రావటం చూశాము. ఈ విషయం మీకు చెబుదామని తలుపులు చాలాసేపు తట్టాము; కేకలు వేసాము. మీరు తలుపులు తెరవకపోవడంతో వెనుదిరిగి వెళ్ళిపోయాము!" అని చెప్పారు. ఇరుగు పొరుగు వారు చెప్పిన మాటలు విన్న పార్వతమ్మకు నోట మాట రాక స్థాణువులా కిందపడిపోయింది.

అది విన్న అవ్వ, "అమ్మా! రాత్రి మనం తలుపులు తడుతున్న శబ్దం విని లేచి, వారికి ఏదైనా సహాయం చేయాలన్న విసుగుతో మళ్ళీ పడుకున్నాం, కానీ, వాళ్ళు మనకి సహాయం చేయడానికి వచ్చారన్న సంగతి మనకి తెలియదు. ఏ దొంగ వెధవో మన గురించి తెలుసుకుని, వున్నదంతా దోచుకుని పోయాడు. ఇకమీదైనా మంచిగా వుండి, వున్న ఆస్తిని జాగ్రత్తగా వుంచుకోండి!" అన్నది.

ఏమి చేయాలో తెలియక అవ్వకేసి చూసి తలదించుకొన్న పార్వతమ్మ అప్పటినుండి పరోపకారిగా మారి, లేనివారికి సాయంచేస్తూ, శేష జీవితాన్ని దానధర్మాలు చేస్తూ గడిపింది.

బి. మోహనరావు, తణుకు



మీకు తెలుసా?

1. నదులు లేని దేశం - సౌదీ అరేబియా
2. సరస్సుల దేశం - ఫిన్‌ల్యాండు
3. మంచినీటి సరస్సు - లేక్ సుపీరియర్
4. ఉప్పునీటి సరస్సు - కాస్పియన్ సముద్రం
5. అతి పెద్ద దీవి - గ్రీన్‌ల్యాండు
6. అతి పెద్ద డెల్టా - గంగా బ్రహ్మపుత్ర డెల్టా
7. మిక్కిలి లోతైన సరస్సు - బైకాల్ సరస్సు
8. మిక్కిలి పొడవైన నది - నైలూ నది
9. మిక్కిలి వెడల్పయిన నది - అమెజాన్ నది
10. ఐరోపా స్వర్గం - స్విట్జర్‌ల్యాండు
11. ఏడు పర్వతాల నగరం - రోము నగరం
12. ఐదు నదుల రాష్ట్రం - పంజాబ్
13. ముత్యాల దేశం - బెహరేన్
14. పాముల దేశం - బ్రెజిల్
15. ఏనుగుల దేశం - లాస్ ఏంజెల్సు
16. కంగారు దేశం - ఆస్ట్రేలియా
17. కివి దేశం - న్యూజీల్యాండ్
18. భారత్ ద్వారం - ముంబయి
19. బంగారు ద్వారాల నగరం - ఫ్రాన్స్‌సిస్కో
20. భారత్ బోస్టన్ - అహ్మదాబాదు
21. భారత్ స్విట్జర్‌ల్యాండు - కాశ్మీరు
22. చీకటి ఖండం - ఆఫ్రికా ఖండం
23. ఒకే ఖండంలో ఒకే దేశం - ఆస్ట్రేలియా

- సేకరణ : వి. పద్మావతి, మెట్‌పల్లి



నిజాయితీ విలువ

విశాఖపట్నం బస్‌స్టేషన్‌లో భద్రాచలం పోయే బస్సు బయలుదేరడానికి సిద్ధంగా వుంది. పరంధామయ్య రొప్పుతూ హడావిడిగా బస్సు ఎక్కాడు. తనలాగే వృద్ధుడైన ఒకాయన ప్రక్కన ఆయనకి సీటు దొరికింది. "హమ్మయ్య!" అనుకొంటూ సూట్‌కేస్ పైన పెట్టి సీటులో కూలబడ్డాడు పరంధామయ్య. నెమ్మదిగా బస్ కదిలింది.

ఆయాసం తగ్గడంతో ప్రక్కనున్న వ్యక్తిని తేరిపార చూసాడు పరంధామయ్య.

"మీ పేరు?" అన్నాడు పరంధామయ్య - తన పేరు చెప్పి.

నా పేరు రంగనాథం అన్నాడు అవతలి వ్యక్తి.

మనం ఒకే వయసువారం కాబట్టి బస్ దిగగానే కాలక్షేపానికి లోటు లేదు అనుకున్నారు ఇద్దరు. ఒకరి అడ్రస్‌లు ఒకరు తెలుసుకున్నారు.

కండక్టర్ ఓచోట బస్ నిలిపాడు డ్రైవర్‌కి చెప్పి. అక్కడ ఓ దేవత గుడి ఉంది. అతనికి అక్కడ దణ్ణం పెట్టుకోవడం అలవాటు. అతడు దిగగానే రంగనాథం బస్ దిగాలని పైకి లేస్తూ ఓ ఎర్రని సూట్‌కేస్ పరంధామయ్యకి ఇచ్చి "పరంధామయ్యగారూ, ఇది మీవద్ద ఉంచండి. ఇప్పుడే వస్తాను. చలికాలం కదా! కొస్త ఎక్కువగా యూరిన్‌కి వెళ్ళాల్సి వస్తోంది" అని బస్ దిగాడు. తన పని పూర్తి చేసుకుని కండక్టర్ బస్‌లోకి వచ్చేలోగానే బస్ ఎక్కేసాడు రంగనాథం. వస్తూనే ఎర్రసూట్‌కేస్ పరంధామయ్య నుండి తీసుకుని తన వద్ద ఉంచుకున్నాడు. బస్ మళ్ళీ బయలు దేరింది.

ఇద్దరు ముసలివాళ్ళు తమ గురించి మాట్లాడు కోవడం ప్రారంభిస్తారు. ముందుగా పరంధామయ్య, "రంగనాథ్‌గారు, నేను ఈరోజు మా

మల్లాది వెంకటరామారావ్, ఖమ్మం



అమ్మాయి సంబంధం గురించి విశాఖపట్నం వచ్చాను. మగ పెళ్ళివారిని కలిసి అమ్మాయి జాతకం, ఫోటో, అన్ని వివరాలు ఇచ్చాను. ఇక రిజల్ట్ రావాలి. రిటైర్ అయ్యాను. ఈ భారం నెత్తిమీద ఉంది. చాలా టెన్షన్ ఫీల్ అవుతున్నాను" అన్నాడు.

"భలే ఉందండి! పరంధామయ్యగారూ, నేనూ మా అమ్మాయి వివాహ నిమిత్తమే పాల్వంచ వెళుతున్నాను. అయితే మా అమ్మాయికి సంబంధం కుదిరినది. పాల్వంచ బస్ స్టాండ్ ప్రక్కనే మా వియ్యాలవారి ఇల్లు. అక్కడికే వెళుతున్నాను" అన్నాడు.

"చాలా బాగుంది రంగనాథంగారూ. మీరు గట్టెక్కేసారు. ఇక నా విషయమే తెలియాలి. ఈరోజుల్లో కట్నం బాగా పెరిగింది. వారేమేమి అడుగుతారో అని భయంగా ఉంది" అన్నాడు పరంధామయ్య.

అమ్మాయి వయసెంత అన్నాడు రంగనాథ్.

ఇరవై ఒకటి నిండి ఇరవై రెండు వచ్చింది అన్నాడు పరంధామయ్య.

"అలాగా, పరవాలేదు. ఇంకా తొందరపడి మీరు మీ జీవితాన్ని దుర్భరపరచుకొని ఎక్కువ కట్నం ఇచ్చి చేయాల్సిన తొందర లేదు. చూడండి, మరీ కట్నం ఎక్కువ అడిగే వారింటికి పిల్లని ఇవ్వకండి. అలాంటి డబ్బు మనుషులు మన పిల్లల్ని సరిగా చూడరు" అన్నాడు రంగనాథం.

రంగనాథం మాటలు కొత్త ఊరటనిచ్చేయి పరంధామయ్యకి. బస్ రోడ్ బాగుండడంతో నెమ్మదిగా వెళుతున్నట్లు అనిపించినా వేగంగానే వెళుతూంది. చల్లని గాలిలో ఇద్దరూ నిద్రపోయారు. రెండు రోజుల నుంచి నిద్రలేని పరంధామయ్యకి గాఢంగా నిద్ర పట్టసాగింది. ఎందుకో బస్ ఆగింది. రంగనాథం లేవడం, తన చేతికి సూట్‌కేస్ మళ్ళీ ఇవ్వడం లీలగా అనిపించింది పరంధామయ్యకి. ఆ సూట్‌కేస్‌ను గట్టిగా పట్టుకొని మళ్ళీ నిద్రలోకి జారుకున్నాడు పరంధామయ్య.

చేతిలో సూట్‌కేస్ జారి క్రిందపడడంతో దిగ్గున లేచాడు పరంధామయ్య. బస్ వేగంగా

వెళుతోంది. [illegible] లేచి కండక్టర్‌కి చెప్పాడు. కండక్టర్ కంగారుపడి బస్ ఆపాడు. అంతా మేం చూడలేదంటే మేం చూడలేదన్నారు. "బస్ రాజమండ్రిలో ఆగినప్పుడు ఆయన దిగడం చూసాము. మళ్ళీ ఎక్కడం చూడలేదు" అన్నారు కొందరు.

"రాజమండ్రిదాటి సుమారు గంటన్నర అయ్యింది. ఇప్పుడు ఇంకేం చేయలేము" అంటూ బస్ ముందుకు పోనిచ్చాడు డ్రైవర్. పరంధామయ్య ఓ క్షణం ఆలోచించి, రంగనాథం ఎలాగో పాల్వంచ వియ్యాలవారింటికి వస్తాడుగా, అక్కడ కలుద్దాం అని నిర్ణయించుకుని సూట్‌కేస్ మూత తెరిచాడు. దాని నిండా వెయ్యి రూపాయల నోట్ల కట్టలు. వెంటనే సూట్‌కేస్ మూసి, ఇక నిద్రపోలేదు. అతనిలో 'నిజాయితీ' అతన్ని నిద్రపోనివ్వలేదు. తను భద్రాచలం వెళ్ళాల్సి ఉన్నా వెళ్ళకుండా బస్ పాల్వంచలో ఆగగానే దిగిపోయి, పాల్వంచ బస్‌స్టాండ్ ప్రక్క ఓ సిమెంట్ బెంచీపై కూర్చొని ఉండిపోయాడు.

ఓ మూడు గంటలు గడిచాక దూరం నుండి రంగనాథం వస్తూ కన్పించాడు. వెంటనే పరుగు పరుగున ఎదురేగి సూట్‌కేస్ అతని చేతిలో పెట్టాడు పరంధామయ్య.

రంగనాథం కళ్ళవెంట నీళ్ళు జలజలా రాలాయి. పరంధామయ్యను గాఢంగా కౌగిలించుకున్నాడు. "పరంధామయ్యగారూ! ఈ డబ్బులు నా ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యూటీ డబ్బులు. మా అమ్మాయికి నగలు చేయిస్తాం



అని వియ్యాలవారు అంటే తీసుకువస్తున్నాను. మావాడిని అడగకుండా నా డబ్బులతో నా కూతురు పెళ్ళి చేయాలన్న తాపత్రయం. నేను రాజమండ్రిలో దిగి బాత్రూంకి వెళ్ళి కళ్ళు తిరిగి అక్కడే కూర్చుండిపోయాను. మీరు బస్ ఆపుతారు అనుకొన్నాను. కానీ బస్ వెళ్ళిపోయింది. మీరు ఆ బస్‌లో వెళ్ళిపోయారు. ఈ డబ్బులు పోయాయి అనుకొన్నాను. నన్ను క్షమించండి. నిజానికి వియ్యాలవారికి ఈవిధంగా డబ్బులు పోయాయి అని చెప్పి, మా అబ్బాయి వద్ద నుండి తీసుకువచ్చి ఇస్తానని చెప్పడానికే పాల్వంచ వచ్చాను. మిమ్మల్ని ఇలా

ఊహించలేదు" అన్నాడు రంగనాథం.

రోజులు గడిచాయి. ఆరోజు ఉదయం లేచిన వెంటనే ఓ దుర్వార్త చేరింది పరంధామయ్యను - "విశాఖపట్నం సంబంధం వారు 'పదిలక్షలు' కట్నం అడగడం, లేకపోతే వేరే సంబంధం చూసుకోమని కబురు పెట్టారు. తన స్థాయికి బాగా ఎక్కువగా ఉండడంతో సంబంధం వదిలేసాడు పరంధామయ్య.

ఆరోజు ఒక బయటకు వెళ్ళాలని అనిపించక ఇంట్లోనే ఉన్నాడు పరంధామయ్య. భార్య ఓదారుస్తోంది.

ఈలోగా తలుపు ఎవరో చప్పుడు చేసినట్లయి తలుపు తీసింది. రంగనాథంగారూ ఆయన కుటుంబ సభ్యులు లోపలికి వచ్చారు. వారిని చూస్తేనే ఆశ్చర్యంగా లేచి వెళ్ళి ఆహ్వానించాడు పరంధామయ్య.

అందరూ కూర్చున్నాక రంగనాథం తన కూతురు పెళ్ళి శుభలేఖ ఇచ్చి, "పరంధామయ్య గారు, మరి మీరెప్పుడు ఇస్తారు?" అన్నాడు. పరంధామయ్య చిన్నగా నొచ్చుకొని జరిగింది చెప్పాడు. వెంటనే ఎగిరి గంతేసినంత పని చేసాడు రంగనాథం.

"అయ్యా పరంధామయ్య గారు, మీలాంటి నిజాయితీపరుల ఇంట నుంచి పిల్లని తెచ్చుకోవడం పూర్వజన్మ సుకృతం. పైగా పిల్ల కూడా కుందనపు బొమ్మలా ఉంది. ఇదిగో మావాడు. మీ నిజాయితీకి చాలా ముగ్ధుడైనాడు. ఈరోజు మంచిరోజు అని మా సిద్ధాంతిగారు చెప్పారు. తాంబూలాలు తీసుకోవడానికి మీకేమైనా అభ్యంతరమా?" అన్నాడు రంగనాథం.

ఎదురుచూడని ఈ అదృష్టానికీ, భగవంతుడు తన నిజాయితీకి ఇచ్చిన ఈ విలువైన బహుమతికి పరంధామయ్య ఉబ్బి తబ్బిబ్బవుతూ "ఎంత భాగ్యం!" అన్నాడు.

తాంబూలాల కార్యక్రమం ముగియడమే కాక రెండు పెళ్ళిళ్ళు ఒకే రోజు జరిగిపోయాయి.



కరక్కాయ

కరక్కాయ గృహ వైద్యంలో ఎంతగానో ఉపయోగిస్తుంది. కరక్కాయ వృక్షాలు ఎక్కువగా అటవీ ప్రాంతంలో పెరుగుతాయి. కరక్కాయ చెట్లలో విజయ, రోహిణి, పూతన, అమృత, అభయ, జీవంతి, చేతకి అనే ఏడు రకాలు ఉన్నాయి. ఇవన్నీ గృహ వైద్యానికి ఉపయోగపడేవే. విజయ అనే కరక్కాయ గుండ్రంగా ఉండి, దళసరి చర్మాన్ని కలిగి ఉంటుంది. ఇది సర్వరోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంది. రోహిణి కూడా గుండ్రంగానే ఉంటుంది. ఇది వ్రణాలను శుభ్రపరిచి, చీము నెత్తురులను అరికట్టి, క్రిములు చేరకుండా, యాంటీ సెప్టిక్‌గా ఉపయోగపడుతుంది. పూతన చిన్నదిగా ఉండి, పై పూతకు, పట్టువేయటానికి ఉపయోగిస్తుంది. అమృత అనే రకానికి చెందిన కరక్కాయ దళసరి చర్మంతో ఉంటుంది. ఇది వ్రణాలను మాన్పడంలో ఎంతో ఉపయోగపడుతుంది. అభయ అనే రకం నేత్ర రోగాలకు ఉపశమనాన్ని కలిగిస్తుంది. దీనిలో కారం, తీపి, వగరు రుచులుంటాయి. జీవంతి, చేతకి ఆయుర్వేద వైద్యంలో వాడబడుతున్నాయి. గృహ వైద్యంలో కరక్కాయ ఏవిధంగా వాడబడుతుందన్నదీ ప్రతివారూ తెలుసుకుని, అవసరమయినప్పుడు చికిత్సకు కరక్కాయను ఉపయోగించవచ్చు.

1. కరక్కాయను ముక్కగా చేసి, ఓ ముక్కను బుగ్గన ఉంచుకుని, ఆ రసాన్ని మింగుతూంటే దగ్గు తగ్గిపోతుంది.

2. కరక్కాయను ముక్కలు చేసి, ఆ ముక్కలను నీళ్ళల్లో వేసి, మరిగించి, కషాయం చేసి, చల్లారిన కషాయాన్ని రోజుకు రెండు మూడుసార్లు పుక్కిలించినట్లయితే, నోటి పూతకు ఉపశమనం కలుగుతుంది.


3. కరక్కాయ పొడిని, ఆముదంలో కలిపి ఉదయం, రాత్రి రోజుకు రెండుసార్లు తీసుకున్నట్లయితే కీళ్ళనొప్పులను తగ్గిస్తుంది.

4. కరక్కాయ పొడిని శుభ్రమయిన నీటిలో కలిపి ఆ నీటిని త్రాగితే వాంతులు తగ్గిపోతాయి.

5. కరక్కాయ నీళ్ళల్లో అరగదీసి, ఆ గంధాన్ని నుదురుమీద పట్టించినట్లయితే తలనొప్పికి నివారణ కలుగుతుంది.

6. కరక్కాయ పొడిలో ఉప్పును చేర్చి ప్రతిరోజూ ఉదయం పళ్ళు తోముకుంటే పళ్ళనొప్పులు, చిగుళ్ళ నుంచి రక్తం కారటం నివారించబడుతుంది.

- కె. నిర్మల, హైదరాబాద్



గురుమూర్తి బలే పిసినారిగా పేరు పడ్డాడు. అంతేకాదు; అతడు ఎంతో జాగ్రత్తగా తన డబ్బులు దాచుకుంటూ, ప్రక్కవారి చేత ఖర్చు పెట్టించేయడం - అతని అలవాటు.

ఆరోజు జీతాలు రావడంతో, వచ్చిన వెయ్యి రూపాయల్లో, ఐదు వందలు దాచుకొని మరో అయిదు వందలు ఖర్చు పెట్టుకోవచ్చు అనుకొంటూ, ఐదువందలూ బ్యాంక్‌లో డిపాజిట్ చేసుకుని, మిగిలిన అయిదు వందలు చొక్కా జేబులో పెట్టుకొన్నాడు.

బ్యాంకు నుండి ఇంటికి దారితీస్తూ సిటీ బస్ స్టాప్ వద్దకు వచ్చాడు. అక్కడ నుండి అతను ఇంటికి సుమారు పదిహేను కిలోమీటర్ల దూరం ఉంటుంది. పైగా బస్సులు కూడా బాగా తక్కువ. బస్ గురించి చూస్తున్న అతనికి బస్సుల్లో, జేబు దొంగతనాలు గుర్తుకు వచ్చి, చొక్కా జేబుల్లోంచి, డబ్బులు తీసి పాంటు జేబులో వేసుకున్నాడు. పావుగంట గడిచినా, బస్ రాకపోవడంతో, అటూ - ఇటూ అసహనంగా తిరగసాగాడు.

ఇంతలో, "ఏమండీ, మాస్టారూ! ఎక్కడి దాకా వెళ్ళాలి?" అన్న అపరిచితమైన గొంతు వినబడి, పక్కకు చూశారు గురుమూర్తి. ఆ వ్యక్తి ఎవరో తెలియకపోయినా సభ్యతగా ఉండదని, సమాధానం చెప్పాడు గురుమూర్తి.

"అబ్బో! ఆ బస్ రావడానికి చాలా టైం పడుతుంది గానీ, మనం అలా వెళ్ళి చాయ్ తాగి వద్దాం రండి!" అన్నాడు ఆ అపరిచితుడు.

బాగుండదనుకొంటూ వెళ్ళిన గురుమూర్తికి చాయ్‌తో పాటు టిఫిన్ కూడా ఇప్పించాడు ఆ వ్యక్తి.

"బిల్ తనని ఇవ్వమంటాడేమో!" అని బిక్కు బిక్కుమంటూ చూస్తున్న గురుమూర్తిని, "ఇంకా ఏమన్నా కావాలా?" అనడిగాడు వ్యక్తి.

"ఇంకేమీ అక్కరలేదండీ! థ్యాంక్స్!" అన్నాడు గురుమూర్తి. వెంటనే ఆ వ్యక్తి బిల్లు చెల్లించి బయటకు నడిచాడు. గురుమూర్తి చాలా సంతోషించాడు - పైసా ఖర్చు లేకుండా టిఫిన్, టీ లభించినందుకు.

వారు హోటల్ నుండి బయటకు రాగానే వారు ఎక్కవలసిన సిటీ బస్ వచ్చింది; గబగబా బస్ ఎక్కారు ఇద్దరూ. ఎక్కిన వెంటనే తనకో టిక్కెట్టు, గురుమూర్తికో టిక్కెట్టు తీసాడా వ్యక్తి. గురుమూర్తి తానా రోజు "ఎక్కడ తొక్క తొక్కానేమో!" అనుకుంటూ ఆ వ్యక్తి ఔదార్యానికి ఆశ్చర్యపోతూ, ఆ వ్యక్తిని పొగుడుతూ మాట్లాడసాగాడు.

కాసేపటికి తాను తరువాత స్టాపులో దిగిపోతున్నాననీ, సెలవిప్పించమనీ అడిగాడా వ్యక్తి గౌరవంగా.

గురుమూర్తి పొంగిపోతూ, "అలాగేనండి! మీరు నాకు టిఫిన్, టీ, టిక్కెట్టు ఖర్చులు భరించారు; చాలా కృతజ్ఞతలండీ!" అన్నాడు.

అందుకా వ్యక్తి గట్టిగా నవ్వేస్తూ "భలే వారండీ? ఇవాళ నాకు అయిదు వందలు - అయాచితం; అందులో మీకు పెట్టిన ఖర్చు ఎంత! ఇక ఉంటానండీ!" అంటూ స్టాప్ రాగానే దిగిపోయాడు.

"ఏమిటీ! ఈ విచిత్రమైన మనిషి అనేది అయిదు వందలట! అయాచితమట!" నాకేం అర్థం కావడం లేదు!" అనుకొన్నాడు గురుమూర్తి.

అయితే, ఇంటికి చేరి, పాంటు జేబులో చెయ్యి పెట్టి గతుక్కుమన్నాడు. కారణం - పెద్ద చిల్లు ఉందా జేబుకు. అప్పుడు అర్థమైంది గురుమూర్తికి అపరిచితుడన్న అయాచితం అర్థం. మరుక్షణం కళ్ళు తిరిగి నేలమీదికి వాలిపోయాడు గురుమూర్తి.

ఎస్.కె. రామలింగారావు, విజయవాడ

